# ఎడిటర్ వాయిస్

## భారత్ వెలిగిపోతోందా ? లేదే !

ప్రధాని మోడీ, బిజెపి నాయకులు చెబుతున్నట్లుగా భారతదేశం ఈరోజు మునుపెన్నడూ లేనంతగా వెలిగిపోతున్న మాట నిజమేనా? ప్రపంచ దేశాలకు భారత్ ఒక రోల్ మోడల్‌గా ఉన్నదా? భారత దేశాన్ని అలాంటి ఉన్నత స్థితిలో నిలపడం ద్వారానే మోడీ విశ్వగురు అయ్యారా? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే, వివిధ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థలు, వివిధ అంశాలలో తయారు చేసే వివిధ రకాల సూచీలను, ర్యాంకులను పరిశీలించాలి.

దేశమంటే మట్టి కాదు మనుషులు అన్న గురజాడ సూక్తి ప్రకారం, ఒక దేశపు సమగ్ర అభివృద్ధి అంటే ఆ దేశ ప్రజల జీవన ప్రమాణాలలో, వారి స్థితిగతుల్లో, వారు అనుభవించే స్వేచ్ఛలో, సామాజిక గణాంకాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో, వారు పొందే సూపరిపాలనలో అభివృద్ధిగా ఉంటుంది.

మరి అటువంటి అంశాల్లో మన దేశం పరిస్థితి, మన దేశ ప్రజల పరిస్థితి ఎలా ఉందో ఒక పరిశీలన చేద్దాం.

ఇటీవల మన ప్రధాని, మంత్రిగణం నోట్లోంచి తరచుగా వినిపిస్తున్న మాట "భారతదేశం ప్రపంచపు మూడవ అతి పెద్ద ఆర్థిక శక్తి కాబోతోంది".

అవును జిడిపి పరంగా 189 దేశాల్లో మనది 3వ స్థానం. కానీ జిడిపి పరంగా తలసరి ఆదాయంలో మన దేశం ఈ 189 దేశాల్లో 140వ స్థానంలో ఉంది. ఇది అత్యంత తీవ్రంగా పెరుగుతున్న ఆర్థిక అసమానతలను సూచిస్తోంది. ఈదేశపు బడా కార్పొరేట్లను ప్రపంచ కుబేరులుగానూ, ఈ దేశ పేద, మధ్య తరగతి ప్రజనీకాన్ని కటిక దారిద్ర్యంలోకి నెట్టే విధంగానూ పాలకుల విధానాలున్నాయి అన్నమాట. ఆర్థిక స్వాతంత్ర్యంలో 178 దేశాల్లో 123వ స్థానం, మానవ వనరుల వినియోగ సూచీలో 152 దేశాలకు గాను 115వ స్థానంలో ఉండడం, ఉద్యోగ కల్పనలో 47 దేశాల్లో 42వ స్థానంలోను, ప్రజలపై ఉన్న అప్పుల భారంలో 189 దేశాలకుగాను 82వ స్థానంలోను, కనీస వేతనాల అమలులో 156 దేశాలలో 64వ స్థానంలోను, మరీ ముఖ్యంగా ఆధునిక బానిసత్వ సూచీలో 167 దేశాల్లో నాల్గవ స్థానంలో వుండడంపై విషయాన్నే ధ్రువీకరిస్తున్నాయి.

పాలకుల స్వభావం ఆ ప్రభుత్వ ప్రాథమ్యాలలో స్పష్టంగా కనిపిస్తుంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 107 దేశాలకుగాను 94వ స్థానంలోనూ, తలసరి ఆరోగ్య వ్యయంలో 190 దేశాలకు గాను 141వ స్థానంలోనూ, ఎడ్యుకేషన్ ఇండెక్స్‌లో 191 దేశాలకు గాను 145వ స్థానంలో ఉండగా మిలిటరీ వ్యయంలో 186 దేశాలకు గాను మూడవ స్థానంలో ఉండడం ఈ పాలకుల విధానాల్లో డొల్లతనాన్ని, సామ్రాజ్యవాద దేశాల ఆయుధ తయారీ కంపెనీలకు లొంగుబాటును, పొరుగు సరిహద్దు దేశాలతో చెడిపోతున్న సత్సంబంధాలను సూచిస్తోంది.

పాలకుల విధానాలే ప్రజల జీవన ప్రమాణాలను నిర్ధారిస్తాయి. ప్రపంచ ఆయుష్షు సూచీలో195 దేశాలకు గాను 125 వ స్థానంలో ఉండగా, ప్రపంచ మానవాభివృద్ధి సూచిలో 189 దేశాలకు గాను 131వ స్థానంలో ఉండడం, సాంఘికాభివృద్ధి సూచీలో 128 దేశాలకు గాను 117వ స్థానంలో ఉండడం, గ్లోబల్ యూత్ డెవలప్మెంట్ ఇండెక్స్‌లో 183 దేశాలకు గాను 134వ స్థానంలో ఉండడం, నవజాత శిశుమరణాల్లో 223 దేశాలకుగాను 113వ స్థానంలో ఉండడం, లింగ తారతమ్యంలో 144 దేశాలకు గాను 108వ స్థానంలో ఉండగా, లింగ వివక్షలో 188 దేశాలకు గాను 76వ స్థానంలో ఉండడం, ఇళ్ళు లేని వారి విషయంలో 52 దేశాలకు గాను 8వ స్థానంలో ఉండగా, పట్టణీకరణలో 199 దేశాలకు గాను 161వ స్థానంలో ఉండడం, క్వాలిటీ ఆఫ్ లైఫ్ ఇండెక్స్‌లో 56 దేశాలకుగాను 43వ స్థానంలో ఉండడం, క్వాలిటీ ఆఫ్ ఎయిర్ ఇండెక్స్‌లో 92 దేశాలకు గాను 84వ స్థానంలో ఉండడం పాలకుల వినాశకర విధానాలను సూచిస్తోంది. 5జి యుగంలోకి తీసుకెళ్తున్నాము, అందరికీ ఇంటర్నెట్ విస్తరించాము అని బాజాలు కొట్టుకుంటున్న మన దేశంలో, జనాభాలో ఇంటర్నెట్ వాడే వారి శాతం ప్రకారం ప్రపంచంలోగల 228 దేశాల్లో 141వ స్థానం లోనూ, అలాగే ఇంటర్నెట్ స్పీడ్‌లో 149 దేశాలకుగాను 89వ స్థానంలో ఉండడం దయనీయమైన వాస్తవాన్ని తెలియజేస్తోంది.

ప్రపంచ సంతోష సూచీలో 156 దేశాలకు గాను 137వ స్థానంలో ఉన్న మన దేశం, ప్రపంచ శాంతి సూచీలో 163 దేశాలకు గాను 139వ స్థానంలో ఉండగా, ఉద్దేశపూర్వక జనహనన కేసుల్లో 219 దేశాలకుగాను రెండవ స్థానంలో ఉండడం, ట్రాఫిక్ ప్రమాదాల వలన జరిగే మరణాల్లో 180 దేశాలకు గాను రెండవ స్థానంలో ఉండడం, ఆత్మహత్యల రేటులో 176 దేశాలకు గాను 19వ స్థానంలో ఉండడం ఆందోళనకరం. "ఎక్కడ పుడితే బావుంటుంది" అనే అంశం మీద 80 దేశాల పౌరులపై చేసిన విశ్లేషణలో మన దేశానికీ 72వ ప్రాధాన్యత లభించింది.

ప్రజా శ్రేయస్సు సూచికలో 149 దేశాలకు గాను 101వ స్థానంలో ఉండడం, ప్రజాస్వామ్య సూచికలో 112 దేశాలకు గాను 65వ స్థానంలో ఉండడం, చట్టబద్ధ పాలన సూచీలో 113 దేశాలకు గాను 68వ స్థానంలో ఉండడం, పత్రికా స్వేచ్ఛలో 180 దేశాలకు గాను 148వ స్థానంలో ఉండడం, పాలకుల ఫాసిస్టు పోకడలను, నిరంకుశ విధానాలను ప్రతిబింబిస్తోంది.

పై గణాంకాలన్నీ ఐక్యరాజ్యసమితి, దాని అనుబంధ సంస్థలు, వరల్డ్ బ్యాంక్ లాంటి అంతర్జాతీయ సంస్థలు ఎంతో శాస్త్రీయంగా తయారు చేసినవే.

వ్యవస్థీకృత సోషల్ మీడియా నెట్‌వర్క్, వాట్సాప్ యూనివర్సిటీ సహాయంతో ఫేక్ పోస్టుల ద్వారా, తమ లోప భూయిష్ట పాలనను అద్భుతమైన పాలనగా చిత్రీకరించు కుంటున్నారు కేంద్ర బిజెపి పాలకులు. తమకి తామే విశ్వగురు, 56 అంగుళాల ఛాతీ వంటి ప్రశంసలు ఇచ్చేసుకుంటున్నారు. దేశం వెలిగిపోతోందని నమ్మబలుకుతూ, ప్రజలకు వాస్తవాలు అర్ధం కానివ్వకుండా వారిలో కులమతాల విద్వేషాలు నింపుతున్నారు. మరోసారి మందిరం ముసుగుతో అధికార పీఠం ఎక్కేస్తే, ఇక రానున్న ఐదేళ్లలో రాజ్యాంగ మౌళిక అంశాలను కూడా మార్చేసి, ఒకే దేశం, ఒకే పార్టీ, ఒకే మతం, ఒకడే రాజు–అన్న చందంలో అఖండ హిందూ సామ్రాజ్య స్థాపన వైపు దేశాన్ని తీసుకెళ్లే కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిద్దామనుకుంటున్న వీరు ఒక్క విషయం మర్చి పోతున్నారు.

నిప్పుని పొట్లం కట్టి జేబులో దాచే ప్రయత్నం చేస్తే, అది జేబుని దహించుకుంటూ బయటికొచ్చి తన ఉనికిని చాటుతుంది. అలాగే మెజారిటీ ప్రజల పరిస్థితి అత్యంత అధ్వానంగా ఉంటే, ఈ విషయాన్ని మరుగుపరిచి అంతా ఘనంగా ఉందంటూ నమ్మబలికే ప్రయత్నం ఎంత తీవ్రంగా చేసినా%ౌ%పై గణాంకాలు వాస్తవాన్ని ప్రపంచం ముందు ఆవిష్కరిస్తున్నాయి. వివిధ కీలక అంశాల్లో మన పాలకుల వైఫల్యాలను, నిర్లక్ష్యాన్ని, తప్పుడు ప్రాధాన్యతలను ఎత్తి చూపుతున్నాయి.

ఈ గణాంకాలు సోషల్ మీడియా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వంటి సాధనాల ద్వారా విస్తృత జన బాహుళ్యానికి తక్షణం చేరాల్సిన అవసరం ఉంది.

ప్రజలు నిన్ను నీ మాటలను బట్టి కాక, నీ చేతలను బట్టి అంచనా వేస్తారనే స్పృహ లేని ఈ పాలకులకు%ౌ%పై గణాంకాలను బట్టి జరుగుతున్న ఎన్నికల్లో తగిన శాస్తి తప్పకుండా జరుగుతుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన వెంటనే నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం

## చిర్ల జగ్గిరెడ్డి రైతులను ఆదుకునేది వైసీపీనే

**కొత్తపేట రావులపాలెం ఆత్రేయపురం మే 8. విశ్వం వాయిస్ న్యూస్.** గతంలో హైదరాబాద్ బషీర్ బాగ్ లో రైతులపై కాల్పులు చేయించి, వ్యవసాయం దండగ అని అన్న నాయకుడు



చంద్రబాబు అని, రైతుల పంటలకు ఇన్సూరెన్స్ పెట్టి పంట నష్టపోతే అదే సంవత్సరంలో నష్టపరిహారం అందేలా చూసింది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం సంభవించిన ఈదురుగాలులతో కూడిన వర్షం వలన ఆత్రేయపురం మండలం అంకంపాలెం, నార్కెడ్ మిల్లి, రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామాలలో దెబ్బతిన్న అరటి పంటలను చిర్ల జగ్గిరెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతీ రైతుకు నష్టపరిహారం అందేలా బాధ్యత తీసుకుంటానని, ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వలన సంక్షేమ పథకాలు అందించడానికి ఆటంకాలు ఎదురవుతున్నాయని,



వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే రైతులకు నష్టపరిహారం అందిస్తామని తెలియచేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండిస్తున్న పంటలు ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతినడం చాలా బాధాకరమని, రైతుల వెంటే వైసీపీ ఉంటుంది అని అన్నారు.

## తెలుగుదేశం, జనసేన,భాజపా తీసుకొచ్చిన కలలకు రెక్కలు పథకం ఆడబిడ్డలకు అండగా ఉంటుంది



**కొత్తపేట మే 8 విశ్వం వాయిస్ న్యూస్.** ఇంటర్ పూర్తయిన ఆడపిల్లల వృత్తి విద్యా కోర్సుల కోసం బాధ్యత టిడిపి జనసేన, భాజపా ప్రభుత్వం తీసుకుంటుంది ఆడబిడ్డల చదువు ఆర్థిక కారణాలతో ఆగకుండా చూడటమే మా లక్ష్యం బండారు సత్యానందరావు ఆడపిల్లలు తమ చదువులు, ఉద్యోగాల కోసం కన్న కలలను నిజం చేసుకునేందుకు తెలుగుదేశం, జనసేన,భాజపా తీసుకొచ్చిన కలలకు రెక్కలు పథకం ఆడబిడ్డలకు అండగా ఉంటుందని కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన,భాజపా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. ఇంటర్ పూర్తి చేసుకున్న ఆడపిల్లలు తమ లక్ష్యాలకు అనుగుణమైన కోర్సును చదివేందుకు వీలుగా టీడీపీ-జనసేన-బీజేపీ 'కలలకు రెక్కలు' అనే పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ముందుకు తెచ్చిందని తెలిపారు.దేశంలో ఎక్కడైనా నచ్చిన కోర్సులో చేరేందుకు విద్యార్థిని తీసుకునే రుణానికి 'కలలకు రెక్కలు' పథకం కింద ప్రభుత్వం హామీదారుగా ఉంటుంది. అంతేకాకుండా తీసుకున్న రుణంపై కోర్సు కాలానికి వడ్డీని రాబోయే కూటమి ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. ఆర్థిక పరిస్థితుల వల్ల ఏ ఆడబిడ్డ చదువు మధ్యలో ఆగకూడదు అనే ఉద్దేశ్యంతోనే మహిళా దినోత్సవం రోజు ఈ పథకాన్ని వెలుగులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇంటర్ విజయవంతంగా పూర్తి చేసి ఉద్యోగం కోసం చదివే ఆడపిల్లలకు బ్యాంకుల ద్వారా రుణాన్ని ఇవ్వడంలో తెలుగుదేశం,జనసేన ప్రభుత్వం సదరు బ్యాంకు కు హామీగా ఉంతుందని అన్నారు.ఈ పథకానికి సంబంధించి మహిళలు తీసుకునే రుణం మొత్తానికి వడ్డీని కూడా తెలుగుదేశం,జనసేన ఉమ్మడి ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు.ఈ పథకాన్ని రిజిస్టర్ చేసుకునేందుకు %ఖుశ్రీఖుశ్రీఖుఎబతీవఎఖుశ్రీబ.ఒశీఎ% వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని లేదా 92612 92612 కు మిస్డ్ కాల్ ఇస్తే రిజిస్ట్రేషన్ లింక్ పొందచ్చని తద్వారా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఈ పథకం ద్వారా చదువు,ఉద్యోగ విషయంలో మహిళలు కనే కలలకు నిజం చేసుకోవడానికి టిడిపి,జనసేన,భాజపా ఉమ్మడి ప్రభుత్వం కలలకు రెక్కలు పథకం పూర్తిస్థాయిలో ఉపయోగపడుతుందని సత్యానందరావు తెలిపారు.

## వడ్డీలకు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బత్తుల

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ వడ్డీల పేటకు చెందిన పలువురు జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి రాజానగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి విచ్చేశారు. బుధవారం ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ కోరుకొండ వడ్డీల పేటలో పలువురికి జనసేన కండువా కప్పి, సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ వడ్డీలకు ఏ సమస్య వచ్చిన తాను ధైర్యంగా ముందుండి పోరాడుతానని, ఎన్డీఏకు మద్దతు తెలుపుతున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాజానగరం నియోజకవర్గంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాల ప్రభుత్వానికి స్వస్తి పలికేందుకు నువ్వెళ్ళు ఊరుతున్నారన్నారు. ప్రస్తుతం వడ్డీలు జనసేనలోకి రావడమే దానికి నిదర్శనం అన్నారు వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా స్వగృహానికి కూత వేటు దూరంలో ఉన్న వడ్డీలు జనసేన పార్టీలో చేరడం పెద్ద చర్చనీయంగా మారింది. ఈ పరిణామం వైకాపాకు బంగపాటని చెప్పక తప్పదు. ఈ కార్యక్రమంలో వడ్డీల పేటకు చెందిన పలువురు నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రక్త దానం చేయండి ప్రాణాలు కాపాడండి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** కోనసీమ జిల్లా కిమ్స్ హాస్పిటల్ లో బైపాస్ సర్జరీ కోసం కట్టా అనంత లక్ష్మీ కి ఈరోజు ఓ పాజిటివ్ రక్తం ఆజాద్ పౌండేషన్ ద్వారా మాకిరెడ్డి మనోజ్, మాకిరెడ్డి శివ, కుచ్చు శివరామకృష్ణ, రక్తదానం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆజాద్ పౌండేషన్ అధ్యక్షుడు యల్లమిల్లి ఆజాద్ నాగ సుధాకొండ ,ఆజాద్ పౌండేషన్ సభ్యులు మాకిరెడ్డి పూర్ణిమ , పోలిశెట్టి శివరామకృష్ణ, పాల్గొన్నారు



## నోటా కంటే తక్కువ ఓట్లు వున్న బిజెపి కి 6 ఎం పి స్థానాలు ఇవ్వడం దారుణం అంటున్న గిడుగు రుద్రరాజు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం లో రాజమండ్రి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు పాత్రికేయుల సమావేశం లో ఎన్ డి ఏ తీరును ఎండగట్టారు. మోడీ విధానాలు దేశానికి నష్టం అన్నారు. లెఫ్ట్ ఐడియాలాజీ కలిగిన పవన్ ఎన్ డి ఏ తో జతకట్టడం విడ్డూరం అన్నారు. నోటా కంటే తక్కువ ఓట్లు వున్న బిజెపి కి 6 ఎం పి స్థానాలు ఇవ్వడం మరింత దారుణం అని గిడుగు అన్నారు. కేంద్రానికి పలు బిల్లులకు మద్దతు ఇచ్చిన వైసీపీ కూడా దోషే అన్నారు. పాత్రికేయుల సమావేశం లో అమలాపురం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జంగా గౌతమ్, అమలాపురం కాంగ్రెస్ అభ్యర్థి అయితాబత్తుల సుభాషిణి, ముమ్మిడివరం అభ్యర్థి పాలేపు ధర్మారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబీ, సీపీయం నాయకులు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది..

(మొదటిపేజీ తరువాయి)

ఫైర్ అయ్యారు. అందుకే ఎన్డీఏ ప్రభుత్వం ఆ మాఫియాకు పక్కా చికిత్స చేస్తుందని అన్నారు. నాలుగున్నరేళ్ల అధికారంలో వైసీపీ ప్రభుత్వం జల్ జీవన్‌కు కూడా సహకారం అందించలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభత్వం చొరవ చూపకపోవడం దురదృష్టకరమని అన్నారు. గల్ఫ్‌లోని భారతీయుల కష్టాలను కేంద్రం పట్టించుకుని తీరుస్తుందని తెలిపారు. ఈ క్రమంలోనే దేశన్ని రివర్స్ గేర్‌లో తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆర్టికల్ 370ని మళ్లీ తీసుకొస్తామని కాంగ్రెస్ అంటోందని.. అందుకే ఆ పార్టీకి తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు.

## విదేశాలకు వెళ్లాలి... అనుమతి ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. ప్రస్తుతం ఆయన షరతులతో కూడిన బెయిల్ పై బయట ఉన్నారు. అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని కోర్టు బెయిల్ షరతుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో, తాను విదేశాలకు వెళ్లేందుకు వీలుగా బెయిల్ నిబంధనలు సడలించాలని సీబీఐ కోర్టును కోరారు. సీఎం జగన్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన నాంపల్లి సీబీఐ న్యాయస్థానం... కౌంటర్ దాఖలు చేయాలంటూ సీబీఐని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. కాగా, ఈ నెల 17 నుంచి జూన్ 1 మధ్యన తాను విదేశాలకు వెళ్లాల్సి ఉందని సీఎం జగన్ తన దరఖాస్తులో పేర్కొన్నారు.

## నారా లోకేష్‌పై లక్ష్మీపార్వతి సంచలన ఆరోపణలు

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. ఎలాగైనా ఓడించాలనే లక్ష్యంతోనే కూటమిగా వస్తున్నారని మండిపడ్డారు. ఎంత గుంపులుగా వచ్చినా జగన్‌ను ఏం చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలంతా జగన్‌వైపే ఉన్నారని అన్నారు

## విజయవాడలో ముగిసిన మోడీ, చంద్రబాబు, పవన్ రోడ్‌షో

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని ఎన్నికల ప్రచారం ముగిసినట్టయింది. రాష్ట్రంలో మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఒకే రోజున లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## జనసేనాని రోడ్‌షోకు అడ్డంకులు..

(మొదటిపేజీ తరువాయి)

మొరాయించిందా, కావాలనే ఆటంకం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారా అనేది సందేహాస్పదంగా మారింది. జగన్ సభ కోసం వైసీపీ నేతలు దరఖాస్తు చేసుకున్నారా, లేదా అనేది తెలియడం లేదు.దీనిపై తెదేపా నేత ఎస్వీఎస్ఎన్ వర్మ ఆర్వోతో మాట్లాడినట్లు చెప్పారు. ఎవరు ముందు దరఖాస్తు ఇస్తే వారికి అనుమతి వస్తుందని చెప్పారన్నారు. అధికారులు పక్షపాతం చూపించకుండా నిబద్ధతతో పని చేస్తే పవన్ కళ్యాణ్ రోడ్ షోకు అనుమతి వస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు.

## ఆంధ్రాలో వానలే వానలు..

(మొదటిపేజీ తరువాయి)

ఈదురు గాలులు (గంటకు 40 %-%50 కి మీ వేగం తో )వీచే అవకాశం ఉంది. శుక్రవారం:- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. ఈదురు గాలులు (గంటకు 30-40 కి మీ వేగం తో )వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-**

**బుధవారం:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు (గంటకు 40 -50 కి మీ వేగం తో )వీచే అవకాశం ఉంది. **గురువారం:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు (గంటకు 40 %-%50 కి మీ వేగం తో )వీచే అవకాశం ఉంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది . **శుక్రవారం:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది.

**ఈదురు గాలులు (గంటకు 30-40 కి మీ వేగం తో )వీచే అవకాశం ఉంది.**

**రాయలసీమ :- బుధవారం:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు (గంటకు 40 %-%50 కి మీ వేగం తో )వీచే అవకాశం ఉంది. **గురువారం, శుక్రవారం :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు (గంటకు 30%-%40 కి మీ వేగం తో )వీచే అవకాశం ఉంది.

## ఎన్నికల వేళ ప్రధాని మోడీకి సర్‌ప్రైజ్ గిఫ్ట్ పంపిన షర్మిల

(మొదటిపేజీ తరువాయి)

ఇన్ని సార్లు రాష్ట్రానికి వచ్చిన మీరు.. అభివృద్ధి పనుల కోసం ఒక్కనాడైనా వచ్చారా అని ప్రశ్నించారు. మీకు ఆంధ్రప్రదేశ్‌లో కాలు పెట్టే అర్హత లేదని, రాష్ట్ర ప్రజలకు ముందుగా మీరు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మీపై ఏపీ ప్రజల తరుపున చార్జ్ షీట్ విడుదల చేస్తున్నామని మీకు దమ్ముంటే ఏపీ ప్రజలకు ఇప్పుడైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అఫిడవిట్ రాసి ఇవ్వండని సవాల్ విసిరారు. పదేళ్లలో మోడీ చేసిన మోసాలకు 10 ప్రశ్నలు సంధిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## ఓటుతో అలా చేయండి.. ప్రజలకు నారా భువనేశ్వరి కీలక పిలుపు

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని పునాదులతో సహా పెకిలించాలన్నారు. జగన్ పాలనలో మహిళలకు భద్రత కరువు అయిందని మండిపడ్డారు. నిరుద్యోగ సమస్యతో యువత ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. నిరుద్యోగం వల్ల యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. వైసీపీ నేతల దోపిడీకి ప్రజలు బలవుతున్నారన్నారు. మీ ఓటుతో ఫ్యాన్ రెక్కలు ఊడి కిందపడాలి అని నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం ప్రజలకు చంద్రబాబు ప్రత్యేక మేనిఫెస్టో తయారు చేశారని తెలిపారు.

## పవన్ భార్యలకు ముద్రగడ బంఫర్ ఆఫర్..

(మొదటిపేజీ తరువాయి)

కచ్చిమైన కాపునేనని చెప్పారు. కల్తీ కాపుల గురించి ప్రజలకు తెలియదని ఎద్దేవా చేశారు. పవన్ ముగ్గురు భార్యలకు కావాలంటే వైసీపీలో టికెట్ ఇప్పిస్తానని వ్యాఖ్యానించారు. దుష్టుల వల్లే తన కూతురుకి దగ్గరయ్యాయని ముద్రగడ ఆవేదన వ్యక్తం చేశారు.



## కూటమి గెలుపు కోసం వర్షంలో అనుశ్రీ ప్రచారం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** కూటమి గెలుపు కోసం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రచారంలో పాల్గొన్న రాజమండ్రి సిటీ జనసేన ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ మంగళవారం సాయంత్రం స్థానిక అన్నపూర్ణపేట 31వ వార్డులో ఎన్డీయే బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థి ఆదిరెడ్డి వాసు,రాజమండ్రి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా దగ్గుపాటి పురందరేశ్వరి గెలిపించుకోవాలని జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మజ్జి రాంబాబు, జనసేన పార్టీ రాజమండ్రి కార్పొరేషన్ సెక్రటరీ గున్నం శ్యాంసుందర్,టిడిపి జిల్లా నాయకురాలు మానే లక్ష్మీ, టీం జనసేన ఆహ్వానం మేరకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎన్డీయే కూటమిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకురాలు మీసాల మణి ,రాజమండ్రి నగర జనసేన నాయకులు, రాజమండ్రి నగర టిడిపి నాయకులు,31వ వార్డు టిడిపి, జనసేన, బిజేపి నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం లో స్థానిక వైసీపీ నాయకులు సుజీరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**సీతానగరం విశ్వం వాయిస్ దినపత్రిక:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రామచంద్రపురం గ్రామంలో స్థానిక వైసిపి నాయకులు సుజీరాజు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు తమ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గడప గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపి పేదలకు అండగా నిలిచినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఇలాంటి అభివృద్ధి మరల మనం పొందుకోవాలంటే జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవలసిన అవసరం ఉందని మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాజాను ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాసరావును గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

**ఎమ్మెల్యే కురసాల కన్నబాబు**

**పాతర్లగడ్డ, పెనుగుదురు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం**



**కరప, విశ్వంవాయిస్ న్యూస్:** సంక్షేమ పథకాలతో ఇంటింటికీ మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకే మరోమారు పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు కోరారు. మండలపరిధిలోని పాతర్లగడ్డ, పెనుగుదురు గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కల్సి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గానికి తాను చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో రూపొందించారని, తమ పార్టీకి ఎన్నికల మేనిఫెస్టో పవిత్ర గ్రంథం లాంటిదన్నారు. ప్రతి ఓటరు గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనను పోల్చి చూడాలన్నారు. చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ వంటి వాటి అమల్లో విఫలమై ఇప్పుడు సూపర్ సిక్స్ పేరుతో మళ్లీ మోసగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అవినీతి, లంచాలకు ఆస్కారం లేకుండా ప్రజా సంక్షేమ పథకాలను అమలులో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అవ్వా, తాతలకు ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి పింఛను ఇవ్వాలంటే మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలన్నారు. జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించవలసిన బాధ్యత సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులందరిపై ఉందన్నారు. ఇంటింటికీ మేలు చేసిన వైఎస్సార్ సీపీని ఆదరించి గెలిపించాలన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్ ను గెలిపించడం ద్వారా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కన్నబాబు ఓటర్లను అభ్యర్థించారు. పాతర్లగడ్డలో సర్పంచ్ నాగిరెడ్డి ఏసుబాబు, మూరా అవినాష్, మద్దుల అప్పారావు పెనుగుదురులో సర్పంచ్ రెడ్డిపల్లి వెంకటమాధవి రమేష్, ఎంపీటీసీ బండారు సుజాత, బండారు వెంకటేష్, బండారు సతీష్ తదితర నాయకులతో కన్నబాబు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసంశెట్టి సుభాష్ ని అఖండ విజయంతో గెలిపించండి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**



రామచంద్రపురం నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ను అఖండ విజయం తో గెలిపించాలని కాజులూరు గ్రామ ప్రచారం లో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు.... ఈ ప్రచారం లో అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు దున్నాల దుర్గ, జంగా అబ్బాయి వెంకన్న, గుర్రం కృష్ణ, ఆకుల రమేష్, గనిశెట్టి కృష్ణ అడబాల మల్లి, శ్రీను గంధం, నిమ్మకాయల దుర్గ ప్రసాద్ తదితరులు...

# వైకాపా పాలనంతా అవినీతిమయం

**రాష్ట్రంలో మార్పు ఖాయం...**
**కూటమి గెలుపు తథ్యం**
**కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ధ్వజం**
**పలు డివిజన్లలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** పాలనలో మార్పు కోరుకుంటున్న ప్రజలు త్వరలో జరగనున్న ఎన్నికల్లో తమ కూటమి విజయం చేకూర్చి అధికారంలోకి తీసుకురావడం ఖాయమని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ %-% జనసేన %-% బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. బుధవారం ఆయన 21, 22, 23, 24, 25, 6, 29, 30, 31, 32, 33 డివిజన్లలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ అధ్యక్షులు వై శ్రీను, ఆయా డివిజన్ల ఇన్ఛార్జ్‌లు, మాజీ కార్పొరేటర్లు తదితర నాయకులతో కలిసి రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో నిర్వహించిన ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు ఆయా డివిజన్లలో ఆయనకు పువ్వుల వర్షం కురిపించి.. హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ వైకాపా పాలనంతా అవినీతి మయమన్నారు. ఇసుక, మద్యం,గనులు,భూములు ఇలా ప్రతి దానిలో అవినీతికి పాల్పడిరదని ఆరోపించారు. వ్యవస్థలన్నింటినీ నాశనం చేసిందని, ప్రతి రంగాన్ని సర్వనాశం చేసిందని మండిపడ్డారు. అధిక ధరలు, పన్నులతో పేద ప్రజలపై అధిక భారాలు మోపారని మండి పడ్డారు. రాజమండ్రిలోని రీల్స్ స్టార్ అవినీతి గురించి ప్రత్యేంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అధికారంలోకి రావడంతోనే ఆవ భూములు కొనుగోలులో భారీ అవినీతికి పాల్పడిన సంగతిని చిన్నపిల్లాడిని అడిగి చెబుతున్నాడని ఆరోపించారు. అంతటితో ఆగకుండా నగరంలో ఎన్నికల కోడ్‌కు ఒక్క రోజు ముందు అసలు భూమే లేని స్థలానికి ఎందుకు పనికి రాని 25వేల పట్టాలు రాత్రికి రాత్రి తయారు చేయించి ఆ పట్టాలను పంపిణీ చేసి అమాయక ప్రజల ఆశతో ఆడుకున్న కుసంస్కారం భరత్ రామ్‌ది అని మండిపడ్డారు. ఇక అతను అధికార దురహంకారంతో పెట్రేగిపోయి నేను చెప్పిందే వేదం, నేను చెప్పినట్టే పనులన్నీ జరగాలన్నట్టు ఎలాంటి ప్రణాళికలు, చర్చలు,సలహాలు లేకుండా నగరంలో భరత్ రామ్ చేపట్టిన పనులు కారణంగా ఇప్పుడు ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కురిసిన కేవలం అరగంట వర్షానికే నగరంలోని వీధులన్నీ కాలువలను తలపించా యన్నారు. నగరంలోని ఏ వీధిలో చూసినా నడుం లోతు వర్షపు నీరే కనిపించిందన్నారు. వర్షపు నీరంతా ఇళ్లల్లోకి చేరి విలువైన సామాగ్రి పాడ్కెపోయిందని, రోడ్లపై నిలిపి ఉంచిన కార్లు కొట్టుకుపోయాయని, ఈ దుస్థితి అంతా అభివృద్ధి పేరిట భరత్ రామ్ చేపట్టిన పనులు కారణంగానేనని ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆరోపించారు. ప్రజలకు జరిగిన నష్టాన్ని నువ్వు భర్తీ చేస్తావా భరత్ రామ్ అంటూ ప్రశ్నించారు. కేవలం తనకు వచ్చే 25 శాతం పర్సంటేజీనే చూసుకుని అనాలోచితంగా పనులు చేశారు కానీ..భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగుతాయని కనీసం అంచనా వేయలేకపోయారని మండిపడ్డారు. ప్రజాధనంతో చేపట్టే ఏ పనిన్కెనా సమగ్రంగా ఆలోచించి, ప్రణాళికలు వేసి,సలహాలు సూచనలు తీసుకుని చేయాలని సూచించారు. ఏది ఏమైనా నగరంలో భరత్ రామ్‌ను ఓడిరచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అధిక మెజార్టీతో తాను విజయం సాధించనున్నానని, అప్పుడు నగరంలో జరిగిన ప్రతి పనిపై విచారణ చేపట్టి అవినీతి జరిగిందని నిరూపితమైతే తీసుకునే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లేసి తనను ఎమ్మెల్యేగా, కమలం గుర్తుపై ఓట్లేసి దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలుపించాలని విజ్ఞప్తి చేశారు.

**రోడ్డంతా పూల వర్షం... హారతులతో ఘన స్వాగతం**

భారీ జనసందోహంతో రోడ్ షో చేసిన ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. నగరంలో పలు డివిజన్లో రోడ్‌షో చేశారు. రోడ్ షో ముగిసే రోడ్లన్నీ పువ్వులతో నిండిపోయాయి. టపాసులు పేల్చి, పసుపు రంగు బెలూన్లతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.

# జగనన్న పేదల పక్షపాతి,సమ సమాజ స్థాపనే లక్ష్యం..

- 'ఆదిరెడ్డి' కుటుంబం పేదల కష్టాన్ని పీల్చే కోట్లకు పడగలెత్తింది..
- ఆరో వార్డు వైఎస్ఆర్సిపి ఇన్ఛార్జ్ బురిడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో
- గజమాలతో ఘన స్వాగతం
- ఎన్నికల ప్రచారంలో రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్..





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** పేదల సంక్షేమం,వారి ఉన్నతి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంతరం పరితపిస్తుంటారని, అటువంటి మంచి నేతను, మంచి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. బుధవారం నగరంలోని 6వ వార్డ్ ఇంఛార్జి బురిడీ త్రిమూర్తులు,49వ వార్డ్ ఇన్చార్జి బర్రె కొండబాబు ఆధ్వర్యంలో ఎంపీ భరత్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రధాన సెంటర్లలో ఓపెన్ టాప్ వాహనంపై నుంచి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. చంద్రబాబు 14 సంవత్సరాలు సీఎంగా, మరో 20 సంవత్సరాలకు పైగా ప్రతిపక్ష నేతగా ఉన్నా ప్రజలకు ఏది అవసరమో తెలియదని, ఎలా పాలన చేయాలో కూడా తెలియదన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ద్వారా ప్రజల కష్ట నష్టాలు, వారి జీవన విధానాన్ని స్వయంగా గుర్తించారన్నారు. పేదల కష్టాలను నివారించి ఆదుకోవాలనే ఉద్దేశంతో నవ రత్నాలు పథకాలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ సమర్ధవంతంగా అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని వివరించారు. చంద్రబాబు అందినంతా దోచుకుని, దాచుకోవడం తప్పిస్తే పరిపాలన మాత్రం శూన్యం అన్నారు. చంద్రబాబు చెప్పేది చేయడని, భ్రాంతిలో ముంచేస్తాడన్నారు. అభివృద్ధి కావాలంటే జగనన్న అధికారంలోకి రావాలని, జగనన్నతోనే సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. చంద్రబాబు వస్తే ఇప్పుడిచ్చే పథకాలేవీ అమలు కావని, టీడీపీ నేతలు, జన్మభూమి కమిటీలకు మాత్రమే ప్రభుత్వ లబ్ధి అందుతుంది తప్ప నిజమైన నిరుపేదకు ఏ మాత్రం అందదని స్పష్టం చేశారు. ఏ నాడైనా సింగిల్‌గా టీడీపీ పోటీ చేయలేదన్నారు. ఒకసారి ఎన్టీఆర్ తోను, మరొకసారి వాజ్ పాయ్ ను పట్టుకుని, ఆ తరువాత మోదీని పట్టుకుని గద్దె నెక్కడం, అధికారం చేతికొచ్చాక సహాయం చేసిన వారిని తిట్టని తిట్టు తిట్టకుండా తిట్టడం చంద్రబాబుకు అలవాటన్నారు. గత 2019 ఎన్నికలలో ప్రధాని మోదీని ఎంతెంత మాటలన్నాడో ఈ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. అలాగే ప్రధాని మోదీ కూడా చంద్రబాబును అవినీతికి అసలైన నిర్వచనం చంద్రబాబు అన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. మళ్ళా ఈ ఎన్నికలలో ఏమి రహస్య ఒప్పందం కుదిరిందో తెలియదు కానీ.. బీజేపీ టీడీపీతో పొత్తు పెట్టుకోవడానికి గల కారణాన్ని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రం కాదని, నాయకుల ప్రయోజనం కోసమే ఈ పొత్తు అని ఎంపీ భరత్ వ్యాఖ్యానించారు. రాజమండ్రి ఆదిరెడ్డి కుటుంబం ఎలా వందల కోట్లకు పడగలెత్తారో, ఎలా అక్రమార్జనకు పాల్పడుతున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నుంచి సైకిల్ పై వచ్చిన ఆదిరెడ్డి అప్పారావు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వడ్డీ వ్యాపారాలు, చిట్ల వ్యాపారాలతో ప్రజల సొమ్ముతో వందల కోట్లు సంపాదించాడన్నారు. సామాన్యులు తనఖా పెట్టిన చిన్న చిన్న స్థలాలను చక్రవడ్డీ బారువడ్డీలతో లెక్కలు చూపి లాక్కున్నారని, ఆ విధంగా కోట్లు సంపాదించిన వ్యక్తి అన్నారు. చాలామంది తనవద్దకు వచ్చి మొరపెట్టుకున్నారని, కావాలంటే ఆ బాధితుల చేతే చెప్పిస్తానన్నారు. మా కుటుంబం అడ్డదార్లలో సంపాదించలేదన్నారు. మా తాత ముత్తాతల నుంచి ఆస్తిపరులమేనని, ఎన్నో పరిశ్రమలు, వ్యాపారాలు చేసిన చరిత్ర ఉందన్నారు. ప్రజలకు సేవ చేయాలని, ఊరికి మంచి చేయాలనే ఉద్దేశంతో రాజకీయాలలోకి వచ్చాను తప్పిస్తే అక్రమంగా సంపాదించాలనే కించిత్తు ఆలోచన కూడా తనకు లేదన్నారు. సిటీ ఎమ్మెల్యేగా మీ అందరి ఆశీస్సులు, మద్దతుతో గెలిస్తే రాజమండ్రిని విశ్వ నగరంగా ప్రపంచ పటంలో గుర్తింపు పొందేలా చేయాలన్నదే తన కల అన్నారు. అభివృద్ధి ఆగకూడదని, మరింత వేగంగా పరుగులు పెట్టాలంటే సీఎంగా జగనన్న,ఎమ్మెల్యేగా తనని గెలిపించమని అభ్యర్థించారు. అలాగే రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమాలలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు డాక్టర్ లంక సత్యనారాయణ, వైయస్సార్సీపీ యువ నాయకులు డాక్టర్ కార్తీక్ సింగపల్లి, వైఎస్ఆర్సిపి నేతలు, వైసిపి శ్రేణులు,వార్డ్ పెద్దలు యువత, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## సీతానగరంలో టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**సీతానగరం విశ్వం వాయిస్ దినపత్రిక:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం సీతానగరం గ్రామంలో టిడిపి జనసేన నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజా పరిపాలన తీసుకురావడానికి మన ఆకాంక్షలకు ఆశలకు వారిది రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే టిడిపి జనసేన బిజెపి పార్టీలు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణను గాజు గ్లాస్ గుర్తుపై వేసి ,ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందరిశ్వరుని మీ అమూల్యమైన ఓటును పువ్వు గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కాండ్రు శేఖర్, కాండ్రు బుల్లియ్య ,చిడిపి నగేష్, కోనే శ్రీనివాసు ,పందుళ్ళ వెంకన్న తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జననీరాజనాలతో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచార కార్యక్రమాలు

**జోరువానను సైతం లెక్కచేయకుండా ప్రచారం సాగిస్తున్న బత్తుల వెంకటలక్ష్మి**



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం సీతానగరం గ్రామంలో జోరు వానను సైతం లెక్కచేయకుండా నా సేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఎన్నికల ప్రచారం కొన సాగిస్తున్నారు. రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా రాజానగరం నియోజకవర్గంలో సీతానగరంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రజా పరిపాలన తీసుకురావడానికి మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి లిజనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణను అఖండ మెజారిటీతో గెలిపించండి అని తెలియజేస్తూ బ్యాలెట్ నమూనాలో 5 వ నెంబర్ పై ఉన్న గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించమని అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులు గెలుపును కాంక్షిస్తూ 42వ వార్డులో అనుశ్రీ ప్రచారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:** మంగళవారం సాయంత్రం స్థానిక 42 వార్డులో జనసేన, టిడిపి, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ మరియు ఎంపీ అభ్యర్థిని పురందేశ్వరి గెలుపును కాంక్షిస్తూ వార్డులో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జి అనుశ్రీ సత్యనారాయణ మరియు ఆయనతో పాటు జనసేన నాయకులు టిడిపి నాయకులు బిజెపి నాయకులు భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు.

## మిగిలింది 3 రోజులే..! ప్రచారానికి కౌంట్ డౌన్

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ప్రచారంలో తలమునకలై ఉన్నారు. వీధివీధి తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. వాహనాల ద్వారా నెల రోజులుగా వీధుల్లో ప్రచారం హోరెత్తిస్తున్నారు. దీనికి కౌంట్‌డౌన్ మొదలైంది. బహిరంగ ప్రచారం, సభలకు కేవలం మూడు రోజులు మాత్రమే ఉంది. ఈనెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల ముందు ప్రచారాన్ని ముగించాలి. 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రచారం నిలిపేయాల్సి ఉంటుంది.

## ప్రచారానికి వెళ్తే పసందైన విందు

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** పార్టీపై అభిమానాన్ని చాటుకునేందుకు పలువురు నాయకులు ప్రచారానికి వెళ్తున్నారు. వారికి అభ్యర్థులు పసందైన విందు భోజనం, అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు ఇస్తున్నారు. కొందరు మధ్యాహ్నం, మరికొందరు రాత్రి గ్రామంలో ఇద్దరు, ముగ్గరు లేదా పార్టీ శ్రేణులు చందాలు వేసుకుని ఒక చోట భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో శాకాహార, మాంసాహార వంటకాలను పెడుతున్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి



**అంబాజీపేట / అయినవిల్లి ( విశ్వం వాయిస్ న్యూస్ )** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం అయినవిల్లి లంకలో బుధవారం సాయంత్రం పి.గన్నవరం నియోజకవర్గ జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు పాల్గొన్నారు. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గంటి హరీష్ బాలయోగి గారికి సైకిల్ గుర్తు పైన, పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ గారికి ' గాజుగ్లాసు గుర్తు పైన ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో అయినవిల్లి మండల టిడిపి అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసి గంగుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మూలపొలం సర్పంచ్ బొబ్బా ప్రభాత్, టిడిపి మైనారిటీ నాయకులు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం
మే / 09 / 2024




www.viswamvoice.com



# ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం..

**జగనన్న రుణం తీర్చుకుందాం**

**వైఎస్సార్సీపీ వస్తేనే పథకాలు ఇంటికి వస్తాయి**

**ఎన్నికలప్పుడు మాత్రమే ఆర్భాటం చేసే టీడీపీని నమ్మొద్దు**

**జన్మభూమి కమిటీల అరాచకాలు గుర్తు చేసుకోండి**

**వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కన్నబాబు, సునీల్**

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటేసి, గడప వద్దకే పాలన తీసుకొచ్చిన జగనన్న రుణం తీర్చుకుందాం అని కాకినాడ రూరల్ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కురసాల కన్నబాబు, చలమలశెట్టి సునీల్ తెలిపారు. ఎమ్మెల్యే కన్నబాబు నియోజకవర్గం పరిధిలోని కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నబాబుకు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ అద్దూరు ఫణిష్ కు అనిశెట్టి రామకృష్ణ కుటుంబ సభ్యులు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన ర్యాలీలో గజమాల వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సాయంత్రం కరప మండలం వలసపాకల గ్రామంలో సర్పంచ్ వాసంశెట్టి రామారావు, కరప గ్రామంలో జడ్పీటీసీయాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, కరప సర్పంచ్ సాదే ఆశాజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ పాల్గొన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. స్పందించిన స్థానికులు జగనన్నను మళ్లీ సీఎం చేసుకుంటామని నినదించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగుతాయన్నారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను, అధికారంలోకి వచ్చిన ఆయన విస్మరించిన తీరును ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే, ఎవరూ ఆయన్ను నమ్మరని చెప్పారు. జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నవరత్నాల ద్వారా పేద కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే ఆర్భాటం చేసే టీడీపీ కూటమి నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. టీడీపీకి అధికార దాహం తప్ప ప్రజాసేవపై ఆసక్తి లేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చేసిన ఆరాచకాలు, తమ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలు అందరికీ తెలుసని వివరించారు. ఈ ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ వైపే ప్రజలుంటారన్న జగనన్న నమ్మకాన్ని నిజం చేయాలని కోరారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులతో పాటు పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఎన్నికలు సమీపించడంతో టీడీపీ నాయకులు డబ్బులు పంచి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నరన్నారు. స్థానికంగా ప్రజలకు సేవ చేస్తూ, అందరికష్టాలు తెలిసిన వారిని ఎన్నుకోవాలని వివరించారు. కార్యక్రమంలో యాంకర్ శ్యామల, వైసీపీ కరప మండల అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, తూరంగి మాజీ సర్పంచ్ బలగం ప్రసన్నకుమార్, కరప వైస్ ఎంపీపీ పాట్నీడి భీమన్న నాయకులు కుంపట్ల విజయ్ గోపాల్, నక్కా సత్తిబాబు, మద్దూరి భాస్కరరావు, అప్పాడ మంగరాజు, నాగల బాలాజీ, తుమ్మలపల్లి చందు, మేడిశెట్టి సత్తిబాబు, సాదే కుమార్, వింత సురేష్, చాట్ర శ్రీను, సీనియర్ నాయకులు పల్లేటి ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు



## ప్రత్తిపాడులో జోరందుకున్న

# ఎన్నికల పూర్వ ప్రక్రియ ...!

- **ఓటర్ల చీటీల పంపిణీ సర్వత్రా వేగిరం**
- **ఓటర్ల గుర్తింపు కార్డులూ పంచేస్తున్నారు**
- **227 పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కామ్ ల అమరిక**
- **సజావుగా కొనసాగుతోన్న పోస్టల్ బ్యాలెట్**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ బి**

ఈ 2024 సార్వత్రిక ఎన్నికలు అతి సమీపంలో ఉన్నాయి. మరో ఐదు రోజుల్లో 13 తేదీన ఈ ఎన్నికలు జరగనున్నాయి. సమయం ముంచుకొస్తోంది. దీంతో ఎన్నికల పూర్వ ప్రక్రియను పరిపూర్ణం చేయడం, ఎన్నికలను సజావుగా నిర్వహించి భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిష్టను ఇనుమడింప చేయాల్సిన ఏకకైక గురుతర బాధ్యత స్వతంత్ర ప్రతిపత్తి గల మన భారత కేంద్ర ఎన్నికల సంఘంపైన మాత్రమే ఉంది. దీంతో దేశ వ్యాప్తంగా 13 న జరిగే ఎన్నికలకు సంబంధించి పూర్వ ప్రక్రియ ఏర్పాట్లను ఎన్నికల సంఘం వేగిరం చేసింది. దీనిలో భాగంగానే కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నియోజకవర్గం ఎన్నికల అధికారి ఏ.శ్రీనివాసరావు నేతృత్వంలో ముందస్తు ఏర్పాట్లు జోరు అందుకున్నాయి.

ఈ 2024 సార్వత్రిక ఎన్నికల ఓటర్ల జాబితా ప్రకారం ఈ 36 వ ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం నగర పంచాయతీ, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని మొత్తం 79 గ్రామాల్లో 227 పోలింగ్ కేంద్రాల పరిధిలో పాత, కొత్త కలపి మొత్తం 2,17,267 మంది ఓటర్లుగా నమోదు అయ్యారు. వీరిలో పురుషులు 1,07,189 మంది, మహిళలు 1,10,057 మంది, మూడో రకం ఓటర్లు 21 మంది ఉన్నారు. ఓటర్లు ఆందరు ఇండ్లకూ ఆయా గ్రామాలు, పోలింగ్ బూత్ ల వారీగా బీఎల్ఓలే నేరుగా వెళ్లి ఓటర్ల జాబితాలో నమోదైన ఓటర్ల పేర్ల ఆధారంగా ఓట్ల చిట్టీలను 227 మంది పోలింగ్ బూత్ అధికారుల ద్వారా పంపిణీ చేయడాన్ని వేగవంతం చేసారు. బహుశా ఈ పంపిణీ ప్రక్రియ బుధవారం రాత్రితో పూర్తి కావచ్చని శంఖవరం మండలం కత్తిపూడి బూత్ లెవెల్



అధికారుల్లో ఒకరైన ఉండ్రాసపు శ్రీనివాస్ అన్నారు. అలాగే ఈ పోలింగ్ బూత్ ల్లో ఎన్నికల నిర్వహణ నిష్పక్షపాతికతను, శాంతి భద్రతల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరోక్షంగా పర్యవేక్షించేందుకు అంతర్జాలంతో అనుసంధానిస్తూ వెబ్ కాస్టింగ్ కోసం వెబ్ కెమెరాలను అమర్చే ప్రక్రియను కూడా బుధవారం తాజాగా ప్రారంభించారు. ప్రతీ పోలింగ్ బూత్ / కేంద్రంలోనూ ఆరుబయట ఒకటి, పోలింగ్ కేంద్రం లోపల మరొకటి చొప్పున రెండేసి వెబ్ కెమెరాలను అమరుస్తున్నారు.



ఈ ఎన్నికల నిర్వహణలో అంతర్భాగమైన ఎన్నికల కేంద్రాల్లో ఓటరు మహాళయుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలను కూడా వేగంగా కల్పిస్తున్నారు. కుర్చీలు, మేజా బల్లలు, విద్యుత్ సౌకర్యం కల్పన, పునరుద్దరణ, అవసరమైనన్ని గాలి పంకాల ఏర్పాటు, జనరేటర్లను సమకూర్చడం, ముఖ్యంగా ఓటర్లకు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, విభిన్న ప్రతిభావంతుల వాహానానికి అనుకూలమైన ప్రత్యేక మార్గం, వీల్ చైర్లు వంటి ఖచ్చితమైన సౌకర్యాలను కల్పిస్తున్నారు. వేసవి కాలం ఎండల తీవ్రత నేపథ్యంలో అస్వస్థతకు గురైన వారికి అక్కడికక్కడే తక్షణ వైద్య సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వ వైద్య సిబ్బందిని ఎన్నికల విధుల్లో భాగంగా నియమించారు. వీరి సేవలకు అదనంగా ప్రభుత్వ అంబులెన్సులను కూడా అందుబాటులో సిద్ధంగా ఉంచుతున్నారు. కొత్తగా నమోదైన ఓటర్లకు కూడా ఓటరు గుర్తింపు కార్డులను సిద్ధం చేసారు. జిల్లా కేంద్రం కాకినాడలోని జిల్లా పరిపాలనాధికారి (జిల్లా కలెక్టర్) కార్యాలయం నుంచి మొత్తం కొత్త ఓటరు గుర్తింపు కార్డులు అన్నింటిని కాకినాడ ప్రధాన తపాల కార్యాలయానికి బుధవారం చేరవేసారు. అక్కడ నుంచి గ్రామాల వారీగా ఓటర్లకు బట్వాడా చేస్తారని శంఖవరం మండల తాహసిల్దార్ కార్యాలయ ఎన్నికల అధికారులు పేర్కొన్నారు.

ఇక్కడ మరో ప్రధాన అంశాన్ని కూడా చెప్పుకోవాలి. ప్రత్తిపాడు నియోజకవర్గం కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగు ప్రక్రియ కూడా సజావుగా జరుగుతోంది. ఈ ప్రక్రియ శనివారం ఉదయం ప్రారంభమైంది. ఇంకా కొనసాగుతూనే ఉంది. వీలు కుదరక ఫారం 12 డి లో దరఖాస్తు చేసుకోలేక పోయిన వారు కూడా ఓటు వేసేందుకు వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించింది. ఈ బాపతు అధికారులు నేరుగా ప్రత్తిపాడు ఎన్నికల అధికారి వద్ద ఫారం 12 డి దరఖాస్తును అప్పటికి కప్పుడే సమర్పించి అక్కడికక్కడే ఓటును కూడా వేయొచ్చు. కాకినాడ జిల్లాయేతర ఉద్యోగులు వారి స్వంత నియోజకవర్గాల అభ్యర్థులకు జిల్లా నుంచి ఓటేసే సౌకర్యంలో భాగంగా శంఖవరం మండలం తాహసిల్దార్ వి.రాజకుమారి తన ఓటు హక్కుని కాకినాడ పి.ఆర్.జి.సి. కళాశాల పోలింగ్ కేంద్రంలో బుధవారం ఉదయం సద్వినియోగం చేసుకున్నారు. అలాగే శంఖవరం, రౌతులపూడి మండలాల ఐసిడిఎస్ సిడిపిఓ. తేపర్తి దేవీరత్నపద్మావతి నాలుగు రోజుల క్రితం తుని పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల కేంద్రంలో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ మేరకు ఆమె "విశ్వం వాయిస్" తెలుగు జాతీయ దినపత్రిక విలేకరి జక్కల నాగసత్యనారాయణకు ఒక ప్రశ్నకు బదులుగా బుధవారం వెల్లడించారు. మరిన్ని వివరాలను గురువారం కార్యాలయం పనివేళల్లో వెల్లడించగలమని ప్రత్తిపాడు రిటర్నింగ్ అధికారి ఏ.శ్రీనివాసరావు చెప్పారు.

# ఓటర్ల సౌకర్యార్థం వీల్ చైర్స్ ఏర్పాటు : ఎంపిడిఓ కృష్ణ మోహన్

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

బుధవారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ కార్యదర్శులు ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రింది అంశాలపై చర్చించారు. మంగళవారం కుండపోత వర్షం దృష్ట్యా పోలింగ్ స్టేషన్ల వద్ద కనీస సదుపాయాల రీవెరిఫికేషన్, పోలింగ్ స్టేషన్లకు అప్రోచ్ రోడ్‌పై ప్రత్యేక దృష్టి ప్రతి పోలింగ్ ప్రదేశంలో కనీసం 1 చక్రాల కుర్చీ ఉండేలా చూసుకోవాలి, అల్లవరం మండలంలో 39 స్థానాల్లో 64 పోలింగ్ కేంద్రాలు, 25 చక్రాల కుర్చీలు అందుబాటులో ఉంచామని, మిగిలిన 14 భట్నవిల్లి నుంచి ఈరోజు తీసుకు రావాలని కార్యదర్శులను ఆదేశించారు. ఓటర్ స్లిప్‌లు %ు% గైడ్‌ల పంపిణీ వేగవంతం చేయాలి, పోలింగ్ స్టేషన్ల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి, గ్రామాల్లో ఎన్నికల కోడ్ ని అమలు చేయడం మరియు పోలింగ్ స్టేషన్ల నుండి 100/200 మీటర్ల లోపు ఎన్నికల కోడ్ ని కట్టుదిట్టంగా అమలు చేయడం, పోస్టల్ బ్యాలెట్ల ద్వారా ఓట్లు వేయడం ( అ ం ద ి ం ి ు సెక్రటరీలు/ఫంక్షనరీలు ఫెసిలిటేషన్ సెంటర్లలో తమ ఓటు వేశారు), జిల్లా ఎన్నికల అధికారి/రిటర్నింగ్ అధికారి నెం.44 అమలాపురం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలను ఆలస్యం చేయకుండా పాటించాలని సెక్రెటరీలకు తెలపడం జరిగింది. అందరూ తమ ఎన్నికల విధులకు పంపిణీ కేంద్రం/ రిసెప్షన్ సెంటర్/ పోలింగ్ బూత్‌లలో సమయానికి హాజరు కావాలి. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఈఓ ఆర్డీ ఎన్ సత్యనారయణ, పంచాయతీ కార్యదర్శులు రాజ్ మోహన్, సత్యనారయణ, శ్రీనివాస్ , రామచంద్ర మూర్తి, వీరబాబు, మృదుల, జ్యోతి ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సంతోష్, వెంకటేష్, హరి, శ్రీదేవి , దివ్య హాజరయ్యారు.





# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది పౌరసత్వం

**అమలాపురం ( విశ్వం వాయిస్ న్యూస్ )**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది పౌరసత్వం యొక్క ప్రాథమిక అంశమని, ప్రభుత్వ పాలన వ్యవస్థలలో పాలక వర్గాలను ఎంపిక చేసుకోవడంలో ఓటు హక్కు కీలక భూమిక పోషి స్తుందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా అన్నారు ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ నిర్వహ ణలో అత్యంత అప్రమత్తంగా కీల కంగా వ్యవహరించాలన్నారు పోలింగ్ కు ముందు రోజే పి.ఓ పోలింగ్ సిబ్బందితో సమావేశం పెట్టుకొని వారికి విధులు కేటాయిం చాలన్నారు .ఏ పీ వో మార్క్ చేయబడిన ఓటర్ జాబితా లో పేర్లు పరిశీలించి పేరు ఉన్నచో గుర్తింపు కార్డును పరిశీలించి ఓటింగ్ కు అనుమతించాలన్నారు. మొదటి ఏపిఓ 17 ఎ ఓటరు జాబితా నింపి ఓటరు సంతకం లేదా వేలిముద్ర తీసుకోవాలని ఎడమ చేతి చూపు డు వేలు పై ఇండేలిబుల్ ఇంకు మార్కింగ్ చేయాలన్నారు. రెండవ ఏపీవో పార్లమెంట్ తెలుపు, శాసనసభకు పింకు, కలర్ స్లిప్పులను ఓటరు కు అందించాల న్నారు. మూడవ అధికారి పార్లమెంట్ కంట్రోల్ యూనిట్ ఇన్చార్జి గాను, నాలుగవ అధికారి శాసనసభ కంట్రోల్ యూనిట్ ఇన్చార్జి గాను వ్యవహరించి ఓటింగ్ కు అనుమతిస్తారన్నారు. వెబ్ కెమెరా ఓటింగ్ కంపార్ట్మెంట్ వద్ద ఉండకుండా జాగ్రత్తలు వహించా లన్నారు. సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియను విభిన్న కోణాల లో నిశితంగా పరిశీలించి సాధారణ పరిశీలకులకు పోలింగ్ అనంతరం నివేదికను అందించాలన్నారు. పోలింగ్ బూత్ గేటు వద్ద పోలీసు అధికారిని నియమించాలన్నారు. అదేవిధంగా బూత్ లెవెల్ అధికారిని ఓటర్ స్లిప్స్ ఇచ్చే విధంగా అందు బాటులో ఉంచాలన్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి మొత్తం బాధ్యత ప్రిసైడింగ్ అధికారిదే నన్నారు. పోలింగ్ రోజు ఉదయం



6 గంటలకు పోలింగ్ ఏజెంట్స్ కనీసం ఇద్దరు ఉంటే మాక్ పోల్ నిర్వహిం చవచ్చునన్నారు. 6:15 గంటల వరకు వేసి చూసి సూక్ష్మ పరిశీల కులు సమక్షంలో పోలింగ్ సిబ్బంది మాక్ పోల్ నిర్వహించాలన్నారు. లోక్ సభ, అసెంబ్లీకి విడివిడిగా మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఎలక్ట్రానిక్ యంత్రాలు కనెక్షన్స్ ఇచ్చిన తరువాత వివి ప్యాట్ డ్రాప్ బాక్స్ లో స్లిప్స్ ఏమీ లేవని నిర్ధారిం చుకొని డిక్లరేషన్ ఇవ్వాలన్నారు.

**వివి ప్యాట్ :** వివి ప్యాట్ విండో లో ఓటు వేసిన అభ్యర్థి యొక్క వరుస నెంబరు, పేరు, గుర్తును చూపుతూ ఒక పేపర్ స్లిప్పు జనరేట్ అయ్యి ఏడు సెకండ్ల పాటు కనిపించి పేపర్ స్లిప్ ఆటో మేటిక్‌గా కట్ కాబడి వివి ప్యాట్ యొక్క డ్రాప్ బాక్స్‌లో పడిపోతుం దన్నారు. మాక్ పోల్ లో బ్యాలెట్ యూనిట్ లో ప్రతి బటన్ నొక్కి ఓటు నిర్దేశిత అభ్యర్థులకు పడు తున్నది లేనిదే గమనించాలన్నారు.

**టెండర్ ఓటు:** ఓటరు ఓటు వేయడానికి వస్తే అతని ఓటు అంతకు ముందే పోలైనట్లు ఉంటే ఆ ఓటరును విచారణ చేసి అతను ఖచ్చితమైన ఓటరు అయిన యెడల అతనికి టెండర్ ఓటు ను ఇవ్వవలసి ఉంటుందని. కానీ ఓటరు జాబి తాలో ఫోటో ఉండడం వల్ల 99% టెండర్ ఓట్లు వచ్చే అవకాశం లేదన్నారు. వీరికి ప్రత్యేక ప్రింటింగ్ బ్యాలెట్ పేపర్లు నుండి ఒకటి పార్లమెంటు, ఒకటి అసెంబ్లీకి ఇచ్చి ఓటును వేయించాలన్నారు. దీనిని సెపరేటు కవరు నందు ఉంచి అందించాలన్నారు.

**టెస్టు ఓటు.** ఒక ఓటరు ఒక గుర్తుకు ఓటు వేసిన తరువాత వివి ప్యాట్ నందు ఇంకొక గుర్తు డిస్ ప్లే అయినదని ఆ ఓటరు ఫిర్యాదు చేసిన యెడల %వర్ ఎశీవ% ఓటింగ్ కంపార్ట్మెంట్లో వేయించి తాను ఎంపిక చేసిన అభ్యర్థికే ఓటు పడుతుందని ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. ఈ టెస్ట్ బోర్డ్ ను 17 ఏ నందు నమోదు చేసి ఓటరు సంతకం తీసుకోవాలన్నారు.

**సవాలు చేసిన ఓట్లు** 99% ఓటరు జాబితా నందు ఫోటోలు ఉంటాయని,. కాబట్టి ఒక వేళ ఎవరైనా చాలెంజ్ ఓటు వేయడానికి వస్తే ఛాలెంజ్ చేసిన ఏజెంట్ దగ్గర రూ. 2/- తీసుకొని రసీదు అనుబంధం 8 ఇవ్వాల న్నారు. ఛాలెంజ్ చేసిన వ్యక్తి దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే చూపించ మనాలని, ఓటరును. మీ తండ్రి పేరు ఏమిటి మీ భార్య పేరు ఏమిటని విచారణ చేసి ఆ ఓటరు సీరియల్ నెంబరు క్రింద వారి కుటుంబ సభ్యులు ఉన్నారో లేదో సరిచూసు కోవాలని. బి ఎల్ ఓ. విఆర్ఓ విచారణ ఓటరుకు అనుకూలంగా ఉంటే ఆ ఓటరు కు ఈవీఎం ల ద్వారా ఓటును ఇచ్చి. 17 ఎ నందు నమోదు చేయాల న్నారు.



# ఎన్నికల విధులకు శిక్షణ ఐపిఎస్‌లు

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ను ఎనిమిది మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న సందర్భంలో రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయ ఉత్తర్వుల మేరకు హైదరాబాద్ శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ నందు శిక్షణలో వున్న ట్రైనీ ఐపిఎస్ అధికారులు ఎన్నికల విధులు కాకినాడ జిల్లాలో నిర్వహించుటకు జిల్లా ఎస్పీకి రిపోర్ట్ చేయడం జరిగింది. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వారికి కాకినాడ జిల్లా భౌగోళిక, రాజకీయ, సామాజిక పరమైన అంశాలను వివరించి ఈ ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది నిర్వహించే పోలీసు విధుల్లో మీరంతా స్వయంగా పాల్గొని నేర్చుకొనే అనేక అంశాలు భవిష్యత్తు ఉద్యోగ నిర్వహణలో తోడ్పడగలవని వారికి ఉపదేశించారు. ఈ ఎనిమిది ట్రైనీ శిక్షణ పోలీసు అధికారులను జిల్లాలోని కాకినాడ, పెద్దాపురం పోలీసు సబ్ డివిజన్ ప్రాంతాలకు ఎన్నికల విధులు నిర్వహణలో భాగంగా కేటాయిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# రోడ్లను ముంచేసిన 'ఆదిరెడ్డి' చేతకాని పాలన

**అధికారంలో ఉన్నప్పుడు దోచుకుని..ఇప్పుడు నెపం మరొకరిపై నెట్టడానికి సిగ్గులేదూ..?**

**యుద్ధ ప్రాతిపదికన శానిటరీ సిబ్బంది సహాయక చర్యలు..**

**నగర పాలక సిబ్బంది సేవలకు ఎంపీ భరత్ ప్రశంసలు**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
వర్షానికి నగరంలో రహదారులపై పేరుకున్న చెత్తా చెదారాలను యుద్ధప్రాతిపదికపై తొలగిస్తున్న నగర పాలక సంస్థ శానిటరీ సిబ్బంది, అధికారులకు రాజమండ్రి సిటింగ్ ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అభినందించారు.బుధవారం ఆయనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ రాత్రింబవళ్ళు సిబ్బంది అంతా ఎంతో కష్టపడి సేవలందిస్తు న్నారని అన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, అలాగే అనారోగ్యానికి గురి కాకుండా అప్రమత్తమై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం హర్షనీయం అన్నారు. గత టీడీపీ పాలకుల నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాలు, అవగాహనా లేమి కారణం చేతనే నగర వీధుల్లో రహదారులు,డ్రెయినేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైందన్నారు. నగర పాలక సంస్థ ఏర్పడిన తరువాత వరుసగా మూడు సార్లు మేయర్ పదవులలో టీడీపీ వారే ఉన్నారని. దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు.పుష్కరాలకు నగరాభివృద్ధికి రూ.2 వేలు కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, కనీసం ఆ



నిధులతో డ్రెయినేజీ వ్యవస్థను ఆధునీకరించినా ఇప్పుడు ఈ పరిస్థితి తలెత్తేది కాదన్నారు. నగరంలో అభివృద్ధి టీడీపీ హయాంలోనే జరిగిందని పదేపదే డబ్బాలు కొట్టుకున్న ఆదిరెడ్డి వాసు, టీడీపీ నేతలు ఏమి సమాధానం చెబుతారని సూటిగా ప్రశ్నించారు. ఎంపీగా రెండున్నర ఏళ్ళలో చేసిన అభివృద్ధిలో పదవ వంతు చేసినా నగరానికి ఎంతో మేలు జరిగేదన్నారు. ఆదిరెడ్డి కుటుంబం ఉంటున్న తిలక్ రోడ్లో చిన్నపాటి వర్షానికే మునిగిపోయేదని, దానిని కూడా పట్టించుకోని ఈ ప్రబుద్ధులు నన్ను విమర్శించే అర్హత ఏ మాత్రం లేదన్నారు.నేను ఆ సమస్యను పరిష్కరించానని చెప్పారు. ప్రజాప్రతినిధి కావాలంటే రోడ్లపైకి వచ్చి ప్రత్యర్థిపై రంకెలు వేస్తే సరిపోదన్నారు.ఆదిరెడ్డి కుటుంబం ఏకంగా 16 సంవత్సరాల పాటు మేయర్గా, ఎమ్మెల్సీగా,ఎమ్మెల్యేగా పదవులు అనుభవించి..ప్రజలకు, నగరానికి ఏమి న్యాయం చేశారో ముందు చెప్పాలని ఎంపీ భరత్ డిమాండ్ చేశారు.అధికారంలో ఉన్నప్పుడు అందినంతా దోచుకోవడం,పదవి లేకుంటే అధికార పార్టీపై బురద జల్లడం తప్పిస్తే మరొకటి తెలియదన్నారు.సిటింగ్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ ఈ అయిదేళ్ళలో నగరానికి ఏమి చేశారో వాసు చెప్పి ప్రజలను ఓట్లు అడిగితే మంచిదన్నారు. ఎంపీగా నగరాన్ని అభివృద్ధి చేసింది నేనే..,ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొట్టమొదట డ్రెయినేజీ సనస్యల పరిష్కారంపైనే దృష్టి సారిస్తానని ఎంపీ భరత్ హామీ ఇచ్చారు.

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం వద్ద తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. సీతానగరం నుండి గోకవరం బస్టాండ్ వెళ్లేఆర్టిసి బస్సు మోటర్ బైకును ఢీ కొంది. ఆర్టీసీ బస్ లెఫ్ట్ సైడ్ వెళ్ళవలసింది రైట్ సైడున వెళ్లి మోటర్ బైక్ ఎదురెదురుగా రావడం వలన ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ రోడ్డులో తరచు ఆర్టిసి బస్సుల ప్రమాదాలు జరగడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు
## సేవల పట్ల జిల్లా కలెక్టర్ ప్రశంసలు



**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**
ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భముగా నేడు జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమములో సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ జె.నివాస్ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ జీన్ హెన్రీ డ్యూ నాంట్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు తదుపరి రెడ్ క్రాస్ ప్రతిజ్ఞ గావించారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని, స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ తలసీమియా దినోత్సవ సందర్భముగా తలసీమియా వ్యాధిగ్రస్తులకు "పండ్ల బుట్టలు" అందచేశారు. అనంతరం రెడ్ క్రాస్ జనహిత జనరిక్ మందుల షాపు, ఆసుపత్రి, రక్త నిధి కేంద్రం, ఐ ట్యాంకు మరియు ఇతర సేవా విభాగాలను చైర్మన్ పై డి రామ రావు తో కలిసి కలెక్టర్ సందర్శించి ప్రశంసిందారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కాకినాడ జిల్లా శాఖ రాష్ట్రములో అగ్రగామిగా సేవలను అందిస్తున్నందుకు అభినందించారు సంస్థ యొక్క మౌలిక వసతులు కూడా ఉన్నతంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేసారు. చైర్మన్ వై.డి. రామారావు మాట్లాడుతూ భారత దేశంలో రెడ్ క్రాస్ ఏర్పడి 100 ఏళ్ళు పూర్తి అయిందని కాకినాడ శాఖ 96 ఏళ్ళు పూర్తి చేసుకుందని అనేక సేవా విభాగాల ద్వారా కాకినాడ జిల్లా శాఖ ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కె.శివ కుమార్,, కోశాధికారి ప్రసాద్ బాబు, వైద్యాధికారులు డా . దుర్గ రాజు, రామ కృష్ణ రామకృష్ణయ్య, రామ మోహన్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు రోజులు ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్




**అమలాపురం ( విశ్వం వాయిస్ న్యూస్ )**
పార్లమెంట్ , అసెంబ్లీ సాధారణ ఎన్నికలు నిర్వహణకు సంబంధించి ఈనెల 13వ తేదీన ప్రత్యక్ష పోలింగ్ ఉన్నందున పోలింగ్ విధుల్లో కొనసాగుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు రోజులు ముందుగా పోస్టల్ బ్యాలెట్ సౌలభ్యాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిందని ఈ ప్రక్రియలో భాగంగా బుధవారం రామచంద్ర పురం నియోజవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్ సుధా సాగర్ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా అమలాపురం బాలుర ఉన్నత పాఠశాల నందు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్నికల విభాగపు సెక్షన్ అధికారులు టీ వైద్యనాథ్ శర్మ, పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సింగవరం గ్రామంలోడాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన సదస్సు



**సీతానగరం విశ్వం వాయిస్ దినపత్రిక:**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం సింగవరం గ్రామంలో డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు .342 మందికి ఉచిత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ రాజు తగు సూచనలు సలహాలు ప్రజలకు తెలియజేశారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరు వేడి నుండి తప్పించుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తలకు టోపీలు ధరించాలని లేత రంగు వస్త్రాలు ధరించుకోవాలని మంచినీళ్లు ఎక్కువగా త్రాగాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఎన్ రాజు ఏఎన్ఎం అరుణ, ఆశాలు స్వరాజ్యం, దేవి ,విజయ పాల్గొన్నారు.

## ..కరప మండలంలో ఖాళీ అవుతున్న వైసీపీ క్యాడర్....



**కరప :విశ్వం వాయిస్ న్యూస్**
కరప మండలం పెద్దాపురప్పాడు గ్రామానికీ చెందిన వైసీపీ సీనియర్ నాయకులు యర్రంశెట్టి అన్నవరం మరియు వెలగ వీర భద్ర రావు స్థానిక వైసీపీ నాయకత్వం చేస్తున్న అవినీతి, అక్రమాల వల్ల ప్రజలు విసుగు చెందారని, నియోజకవర్గంలో గడిచిన 5 సంవత్సరాలలో వైసీపీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం అని తెలుసుకొని రానున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థి శ్రీ పంతం నానాజీ కి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలనీ వారి ముఖ్య అనుచరులతో కలిసి నేడు కరప గ్రామంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన, టీడీపి %డ% బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి శ్రీ పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) సమక్షంలో జనసేన పార్టీలో పలువురు చేరారు.వారందరికీ నానాజీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## వరి కోతలు కు కూలీల సమస్య లేకుండా చర్యలు: ఎంపిడిఓ

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్**



స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వ్యవసాయ సహాయకులు కు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముందుగా నిన్న కురిసిన భారీ వర్షానికి వరి పంట పరిస్థితి పై వ్యవసాయ సహాయకులు ను ప్రశ్నించగా ఎటువంటి నష్టం సంభవించ లేదని తెలిపారు వరి కోతలు ఇంకా సుమారు 600 ఎకరాల్లో జరగాలి అని ఐతే ఎక్కువ భాగం మేసిన్స్ ద్వారా జరుగుతుందని తెలిపారు రైతులకు కూలీల సమస్య లేకుండా గ్రామస్థాయిలో వ్యవసాయ సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని పని దినాలు తగ్గిపోకుండ చూసుకోవాలని జాబ్ కార్డు ఉన్నవారు అడిగితే పని కల్పించాలని ఆదేశించారు ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ పి ఓ శ్రీను బాబు, టి ఎ అనిల్ ఆపరేటర్ లు నాగేశ్వర రావు, లక్ష్మి, జె ఏ సుబ్బ లక్ష్మి , వ్యవసాయ సహాయకులు గణేష్, విజయ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ బార్ అసోసియేషన్ లో లాయర్ల ఎన్నికల సందడి



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ బార్ అసోసియేషన్లో ఎన్నికల సందడి మొదలైంది. తొలి రోజు పలు పోస్టులకు 13 మంది నామినేషన్ వేశారు. అధ్యక్ష పదవికి ప్రస్తుతం అధ్యక్షుడుగా పనిచేస్తున్న ముత్తింటి విశ్వేశ్వరరావు నామినేషన్ వేశారు. అలాగే కార్యదర్శి కి చెక్క శ్రీనివాసరావు నామినేషన్ వేశారు. రేపటి వరకు నామినేషన్లకు గడువు ఉంది. పదవ తేదీన పరిశీలన పూర్తి చేసి 11వ తేదీ ఉపసంహారణకు గడువు ఇచ్చారు. ఆ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రకటిస్తారు. చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ గా తుమ్మలపల్లి పన్నాగ రామ చంద్రశేఖర వ్యవహరిస్తున్నారు.

# సంక్షేమానికి జగనన్నే చిరునామా

**చంద్రబాబు హామీలు బోగస్**

**వైఎస్సార్ సీపీ అభ్యర్థులు కన్నబాబు, సునీల్ ను గెలిపించండి**

**శెట్టిబలిజ ఆత్మీయ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు సుభాష్ చంద్రబోస్**

**బీసీలకు ప్రాధాన్యం ఇచ్చింది సీఎం జగన్ : కన్నబాబు**

**కాకినాడ రాత మారుస్తా: ఎంపీ అభ్యర్థి సునీల్**



కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామా సీఎం జగనన్న అని, చంద్రబాబు బోగస్ హామీలు నమ్మవద్దని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు. సర్పవరం జంక్షన్ వద్ద కాకినాడ రూరల్ నియోజకవర్గ శెట్టిబ శెట్టిబలిజ ఆత్మీయ సమావేశం జెడ్పీటీసీ సభ్యుడు, శెట్టిబలిజ నేత నురుకుర్తి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి నియోజకవర్గంలోని శెట్టిబలిజలు భారీగా తరలివచ్చారు. ముఖ్య అతిథులుగా పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ కుడుపూడి, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు, ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ శెట్టిబలిజలుకు ఈ ఎన్నికలు చాలా కీలమైనవి అని అన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో శెట్టిబలిజలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని, మీరంతా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలన్నారు. చైతన్యవంతులైన శెట్టిబలిజలు తమ ఓటు వినియోగించుకునే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచన చేయాలన్నారు. వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు సునీల్, కన్నబాబు మంచి మనుషులని, పిలిస్తే పలికే వారికి ఓటు వేసి గెలిపించాలని పిలుపు ఇచ్చారు. ఉన్నత విద్యావంతులైన ఈ ఇద్దరు అభ్యర్థులు ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల కంటే మెరుగైనవారన్నారు. చంద్రబాబునా యుడు ఆచరణ సాధ్యం కాని హామీలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నందున నమ్మవద్దన్నారు. చంద్రబాబు హామీలకు ఏటా రూ. లక్షా 60వేల కోట్లు అవుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోపై ప్రజల్లో విశ్వాసం ఉందన్నారు. చేయగలిగిన హామీలనే ఆయన ఇచ్చారన్నారు. టీడీపీకి 40 ఏళ్లుగా వెన్నెముకగా ఉన్న బీసీలు ఇప్పుడు ఆ పార్టీకి దూరమయ్యారన్నారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలు కింద రూ.రెండు లక్షల 60 వేల కోట్లు వెచ్చించారన్నారు. కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నా బీసీలు, నా ఎస్సీలు, నా మైనార్టీలు అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నందుకు తామంతా గర్వంగా ఫీలవుతున్నామని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో సీఎం జగన్ శెట్టిబలిజ కులస్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. జగన్ కేబినెట్ లో బీసీలకు ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పదవిని శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన పిల్లి సుభాష్ చంద్రబోసుకు ఇచ్చారని గుర్తు చేశారు. బీసీలకు రెండు రాజ్యసభ సీట్లు ఇస్తే అందులో ఒకటి బోస్ కు ఇచ్చారని, ఎమ్మెల్సీలు రెండు ఇస్తే అందులో ఒకటి పాత పశ్చిమ గోదావరి జిల్లాకు, మరొకటి పాత తూర్పు గోదావరి జిల్లాకు ఇచ్చారన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో జిల్లా పరిషత్ స్థానం శెట్టిబలిజకు ఇచ్చారని, ఈ ఎన్నికల్లో రాజమహేంద్రవరం, నరసాపురం ఎంపీ సీట్లు శెట్టిబలిజకు ఇచ్చారన్నారు. ఈ ప్రాంతంలో బలమైన సామాజికవర్గం శెట్టిబలిజ అన్నారు. వైఎస్సార్ సీపీ ఒక కులానికి సంబంధించిన పార్టీ కాదని, అందరి పార్టీ అన్నారు. జనసేనలో శెట్టిబలిజలకు ప్రాధాన్యం లేదన్నారు. వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ.. కాకినాడ ఎంపీగా తనను గెలిపించండి కాకినాడ రాత మారుస్తానని కోరారు. మీ పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇస్తానన్నారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 400గ్రామాలను దత్తత తీసుకుని ఒక్కో గ్రామాన్ని రూ.కోటితో అభివృద్ధి చేస్తానన్నారు. తీర ప్రాంతం, ఎస్ఈజెడ్, పోర్టులు, ఎయిర్ పోర్టు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండడంతో రూ.30వేల కోట్లతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులకు ఏటా 5వేల మందికి ఉద్యోగాలు కల్పించేలా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. చిన్న, మధ్య తరగతి నిరుద్యోగులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇంక్యుబేషన్ సెంటరు రూ.100 కోట్లతో ఏర్పాటు చేస్తామన్నారు. తనతో పాటు కన్నబాబును గెలిపించాలని కోరారు. సీఎం జగన్ తో సామాజిక న్యాయం సాధ్యవుతుందని, ఆయన కొనసాగాలన్నా, మంచి జరగాలన్నా ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుబ్బల తులసీకుమార్, కరప ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను, జేసీఎస్ కన్వీనర్ గీసాల శ్రీనివాసరావు, దూనబోయిన అరుణ, వాసంశెట్టి రాజేశ్వరరావు, పార్లమెంట్ పరిశీలకులు, మాజీ మేయర్ సరోజ, యనమదల రవి, రాజమహేంద్రవరానికి చెందిన శ్రీను, కడియాల చిన్నా, గంజా సత్తిబాబు, పాలిక నరసింహామూర్తి, నులుకుర్తి వీరన్న, పలివెల జానకి రామయ్య పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాని అన్ని విధాల ఆదుకుంటాం

కొత్తపేట మే 8 విశ్వ వాయిస్ న్యూస్. తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగని అన్ని విధాల ఆదుకుంటామని పరిహారాన్ని అందిస్తామని ఎన్డీఏ కూటమి అభ్యర్థి బండారు సత్యానంద రావు అన్నారు కొత్తపేట నియోజకవర్గంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి, అరటి తదితర పంటలకు తీవ్ర నష్టం జరిగింది. రైతాంగానికి జరిగిన నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.



# బ్రాహ్మణులు వైసిపికి ఓటు వేసి ఆశీర్వదించండి

**జగన్ కి బ్రాహ్మణులంటే భక్తిభావం**

**సంక్షేమానికి రూ 780కోట్లు ఇచ్చారు**

**రాజకీయంగా ప్రాధాన్యత కల్పించారు**

**పేదలు,బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించిన ఘనత జగన్ దే**

**బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వరరావు**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
బ్రాహ్మణులంతా వైస్సార్ సీపీకి ఓటు వేయాలని రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వర రావు(పికె రావు)పిలుపు నిచ్చారు. బ్రాహ్మణుల పట్ల భక్తిభావం కల్గిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బ్రాహ్మణుల సంక్షేమానికి 780కోట్ల రూపాయలు ఇవ్వడమే కాకుండా రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చారని ఆయన చెప్పారు. బ్రాహ్మణ సంఘ నాయకుడు దూర్వాసుల సత్యనారాయణతో కలసి సంహిత కన్వెన్షన్ హాల్లో మంగళవారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రమంతా పర్యటించి,వైసిపికి ప్రచారం చేస్తున్న క్రమంలో భాగంగా ఇక్కడకు వచ్చామన్నారు. బ్రాహ్మణులనే కాకుండా ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు,మైనార్టీలు,అగ్ర వర్ణ పేదలు ఇలా అన్ని వర్గాల్లో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దేనని ఆయన అన్నారు. ప్రధాని మోదీని ఉగ్రవాదిగా పేర్కొన్న చంద్రబాబు ఇప్పుడు మోదీతో ఏవిధంగా జతకట్టారని ఆయన ప్రశ్నించారు.అలాగే పవన్ కళ్యాణ్ కూడా విమర్శలు చేసారని, ఇప్పుడు జగన్ ని ఎదుర్కోడానికి మూడు పార్టీలు ఏకమై రావడం చూస్తున్నామని పికె రావు పేర్కొన్నారు.జగన్ ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంటే, వాలంటీర్లను ఇష్టం వచ్చినట్లు విమర్శించిన చంద్రబాబు, పవన్ ఇప్పుడు వాలంటీర్లకు వేతనాలు పెంచుతామని చెబుతున్నారని ఆయన వాపోయారు.ఇలా రోజుకో రకంగా మాట్లాడ్డం చంద్రబాబు నైజమన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలిస్తూ మేనిఫెస్టో తేవడం చంద్రబాబుకే చెల్లిందన్నారు. గత ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేశారని పికె రావు అన్నారు. కులం, మతం,పార్టీ అనే తేడా చూడకుండా అర్హులందరికీ పథకాలు అందించారన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు వేసి,వాళ్ళను కాళ్ళా వేళ్ళా బతిమాలితేనో,లంచం ఇస్తేనో పథకాలు వచ్చేవని ఆయన పేర్కొంటూ అయితే ఎలాంటి సిఫార్సులు,లంచాలు లేకుండా నేరుగా ఇంటికి వచ్చి లబ్దిదారులను ఎంపిక చేసి, ఇంటికి వచ్చి పథకాలను అందించిన ఘనత జగన్ ప్రభుత్వానిదని పికె రావు విశ్లేషించారు.ఒక్కరూపాయి కూడా లంచం ఇవ్వకుండా ఒకటో తేదీన తెల్లారేసరికి అవ్వాతాతలకు పెన్షన్ ఇచ్చిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని



ఆయన గుర్తుచేశారు. అలాగే రేషన్ కూడా నేరుగా ఇంటికే అందించిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించాలన్న ఉద్దేశ్యంతో స్కూల్స్ బాగుచేసి, సౌకర్యాలు కల్పించి, ఇంగ్లీషు విద్యను కూడా ప్రవేశపెట్టారని, అయితే ఇంగ్లీషు చదువుకుని పెత్తందార్లతో పోటీపడతారన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు తీవ్రంగా వ్యతిరేకించారని ఆయన అన్నారు. డా వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ఫీజు రీఎంబర్స్ మెంట్ ప్రవేశపెట్టడంతో అన్ని వర్గాల వారితో పాటు ఎంతోమంది పేద బ్రాహ్మణులు కూడా లబ్ది పొందారని పికె రావు చెప్పారు. చంద్రబాబు చెప్పింది చేయకపోగా, చెప్పినవన్నీ చేసిన జగన్మోహన్ రెడ్డిని ఓడించడానికి చంద్రబాబు కూటమి కట్టడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మంచి చేసేవాళ్లను గెలిపించాలని అందుకే వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. రాజమండ్రి సిటీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్,రాజానగరం అభ్యర్థి జక్కంపూడి రాజా,ఎంపీ అభ్యర్థి డా.గూడూరి శ్రీనివాస్,రూరల్ అభ్యర్థి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణలను గెలిపించాలని ఆయన కోరారు.సంక్షేమ పథకాలు కొనసాగాలంటే, పేదలకు న్యాయం జరగాలంటే, సీఎం జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పికె రావు అన్నారు.

# ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం..

**జగనన్న రుణం తీర్చుకుందాం**

**వైఎస్సార్సీపీ వస్తేనే పథకాలు ఇంటికి వస్తాయి**

**ఎన్నికలప్పుడు మాత్రమే ఆర్భాటం చేసే టీడీపీని నమ్మొద్దు**

**జన్మభూమి కమిటీల అరాచకాలు గుర్తు చేసుకోండి**

**వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు**





**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రజలందరూ ఫ్యాను గుర్తుకు ఓటేసి, గడప వద్దకే పాలన తీసుకొచ్చిన జగనన్న రుణం తీర్చుకుందాం అని కాకినాడ రూరల్ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు తెలిపారు. ఆయన బుధవారం నియోజకవర్గం పరిధిలోని కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నబాబుకు, ఆ గ్రామ మాజీ సర్పంచ్ అడ్డూరు ఫనిష్ కు అనిశెట్టి రామకృష్ణ కుటుంబ సభ్యులు దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన ర్యాలీలో గజమాల వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సాయంత్రం కరప మండలం వలసపాకల గ్రామంలో సర్పంచ్ వాసంశెట్టి రామారావు, కరప గ్రామంలో జడ్పీటీసీయాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, కరప సర్పంచ్ సాదే ఆశాజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం చేశారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. స్పందించిన స్థానికులు జగనన్నను మళ్లీ సీఎం చేసుకుంటామని నినదించారు. అనంతరం కన్నబాబు మాట్లాడుతూ, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగుతాయన్నారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను, అధికారంలోకి వచ్చిన ఆయన విస్మరించిన తీరును ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే, ఎవరూ ఆయన్ను నమ్మరని చెప్పారు. జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నవరత్నాల ద్వారా పేద కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే ఆర్బాటం చేసే టీడీపీ కూటమి నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. టీడీపీకి అధికార దాహం తప్ప ప్రజాసేవపై ఆసక్తి లేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చేసిన ఆరాచకాలు, తమ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలు అందరికీ తెలుసని వివరించారు. ఈ ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ వైపే ప్రజలుంటారన్న జగనన్న నమ్మకాన్ని నిజం చేయాలని కోరారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులతో పాటు పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఎన్నికలు సమీపించడంతో టీడీపీ నాయకులు డబ్బులు పంచి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నరన్నారు. స్థానికంగా ప్రజలకు సేవ చేస్తూ, అందరికష్టాలు తెలిసిన వారిని ఎన్నుకోవాలని వివరించారు. కార్యక్రమంలో తూరంగి మాజీ సర్పంచ్ బలగం ప్రసన్నకుమార్, కరప వైస్ ఎంపీపీ పాట్నీడి భీమన్న నాయకులు కుంపట్ల విజయ్ గోపాల్, నక్కా సత్తిబాబు, మద్దూరి భాస్కరరావు, నాగల బాలాజీ, తుమ్మలపల్లి చందు, మేడిశెట్టి సత్తిబాబు, సాదే కుమార్, వింత సురేష్, చాట్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ తరపున అభివృద్ధి కార్యక్రమాలు చేసి పార్టీని ముందుకు నడిపిస్తాం



**కాకినాడ ప్రత్తిపాడు మే. విశ్వం వాయిస్ న్యూస్** .మండలం జనసేన పార్టీ తరపున అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. నాగేంద్రబాబు. ఆధ్వర్యంలో జనసేన పార్టీ తరపున ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జి వరుపుల తమ్మి బాబు ధర్మవరం గ్రామంలో జనసేన పార్టీ తరపున సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు. ధర్మవరం 2014 రిజిస్టర్ అయిన జనసేన సంఘం. ప్రెసిడెంట్ కొల్లు నూకరాజు. మాట్లాడతూ ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం చేసే అభివృద్ధి కార్యక్రమములో చేస్తూ ప్రజల మనసులో ఉన్న నాయకుడు కొల్లు నూకరాజు. ధర్మవరం గ్రామంలో పదిమంది పదిమందిని కలుపుకుంటూ విజన్ ఉన్న నాయకుడు అదే కాకుండా ప్రత్తిపాడు నియోజవర్గం ప్రతి గ్రామంలో మంచిని పెంచే నాయకుడు కొల్లు నూకరాజు హ్యూమన్ రైట్స్ మానవ హక్కుల మిషన్ తరుపున జిల్లా డిస్టిక్ నెంబర్ గా పని చేయడం జరిగింది న్యూస్ రిపోర్టర్ జిల్లా రిపోర్టర్గా పనిచేయడం జరిగింది ఈరోజు జనసేన పార్టీ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు చేతుల మీదుగా. కొల్లు నూకరాజు.జాయినింగ్ అయ్యారు నూకరాజు ఆధ్వర్యంలో కొంతమంది జాయినింగ్ చేయడం జరిగింది కొల్లు నూకరాజు జనసేన పార్టీ తరపున అభివృద్ధి కార్యక్రమాలు చేసి పార్టీని ముందుకు నడిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# గెలుపు బాటలో బత్తుల బలరామకృష్ణ

### గాజుగ్లాసు వైపే ప్రజల మొగ్గు

### అధికార పార్టీ అభ్యర్థికి చెమట్లు పట్టిస్తున్న కూటమి నేతలు

### ' రాజా '..నగరంలో వార్ ఒన్ సైడ్ కానుందా..?



**రాజానగరం,విశ్వం వాయిస్ ప్రతినిధి ప్రత్యేక కథనం:**

ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గం లో ఎవరు గెలుస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఎందుకంటే జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీ తరుపున మొట్టమొదటి అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణను ప్రకటించడమే దీనికి కారణం.పవన్ హృదయాన్ని గెలుచుకున్న బత్తుల తొలి నుంచి ఒక వ్యూహం ప్రకారం నియోజకవర్గంలో జనసేన పార్టీని ప్రజలకు చేరువ చేశారు. యువతను,మహిళలను ఆకర్షించడంలో ఆయన కుటుంబం యావత్తు తీవ్రంగా శ్రమించింది. ఎన్నికలకు ఏడాదిన్నర ముందు నుంచే జనసేనకు నియోజకవర్గంలో పటిష్టమైన పునాది వేయడంలో బత్తుల సఫలీకృతులయ్యారు.ఎక్కడ చూసిన బత్తుల పేరు,జనసేన పార్టీ పేరు మారు మోగింది.నియోజకవర్గం పరిధిలోని రాజానగరం,సీతానగరం, కోరుకొండ మండలాల్లో గ్రామ గ్రామాన జనసేన బలోపేతానికి ఆయన కృషి చేశారు.ఇది అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మింగుడుపడని అంశం.ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అభివృద్ధి గురించి,ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ఎంతగా చెప్పుకున్నా ప్రజలు జనసేన వైపే మొగ్గుచూపారు.ఇది గమనించిన జనసేన అధినేత పవన్ టీడీపీతో పొత్తు ఉన్నప్పటికీ ఇక్కడ తమ పార్టీ అభ్యర్థిని ముందుగా ప్రకటించేలా చేయక తప్పలేదు.అధినేత నమ్మకానికి తగినట్లుగానే బత్తుల గెలుపు బాటలో పయనిస్తున్నారని మూడు మండలాల్లో ఉన్న ప్రజలు తమ అభిప్రాయాన్ని బాహాటంగా వ్యక్తం చేస్తున్నారు.మరో ఐదు రోజుల్లో పోలింగ్ జరగనుంది.జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి చాలా పకడ్బందీగా ఓటింగ్ జరిగేలా చర్యలు చేపట్టాయి.అధికార పార్టీ అభ్యర్థి ఇక్కడ ఎదురీదు తున్నారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మారింది.కూటమికి అనుకూలంగా గాలి వీస్తోందని అంచనావేస్తున్నారు. అధికారంలోకి రాబోయేది టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వమని ప్రజలు భావిస్తున్నారు. అందుకే ఇక్కడ బత్తుల బలరామకృష్ణ గెలుపు నల్లేరు మీద నడక అని జనసేనికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కల్యాణ్ మొదటి నుంచి కూటమి ఏర్పాటు అయ్యేందుకు ఎంతో కృషి చేశారు,దీని కోసం ఆయన త్యాగాలు కూడా చేశారు.ఆ త్యాగానికి తగినట్లుగానే జనసైనికులు కసిగా పని చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులు గెలవాలని టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పక్కా ప్రణాళికతో,సమన్వయంతో ప్రచారం చేస్తున్నారు.పోలింగ్ పూర్తయ్యేవరకు విశ్రమించేదిలేదని చెబుతున్నారు. రాజానగరం నియోజకవర్గంలో బత్తుల బలరామకృష్ణ కుటుంబానికి మంచి పేరు ఉంది. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడంలో ముందుంటారని పేరుంది. కార్యకర్తలను కష్టంలో ఆదుకుంటూ వారికి భరోసా కల్పించడం కూడా బత్తులకు అదనపు బలమైంది.అవన్ని ఈ ఎన్నికల్లో కలిసొస్తున్నాయి. పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలవడం ఎంత గ్యారంటీయో,రాజానగరంలో బత్తుల బలరామకృష్ణ గలవడం కూడా అంతే గ్యారంటీ అని కార్యకర్తలు,అభిమానులు చెబుతున్నారు.పోలింగ్ తేదీ దగ్గరకు వస్తుండడంతో ఇప్పుడు బత్తులకు మెజారిటీ ఎంత వస్తుందనే దానిపై జనసైనికులు లెక్కలు వేస్తున్నారు.ఒక విధంగా బత్తుల బలరామకృష్ణ దూకుడు చూసి ఇక్కడ అధికార పార్టీకి ముచ్చెమటలు పడుతున్నాయి.







# జగన్ వల్లే ముస్లింలకు రక్షణ

### రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ల ఆజం



**రాజమహేంద్రవరం ,విశ్వం వాయిస్**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే ముస్లింలకు రక్షణ సాధ్యమని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ల ఆజం పేర్కొన్నారు. గురువారం రాజమహేంద్రవరం,జాంపేట లోని హబీబుల్లాఖాన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మార్గాని భరత్ రామ్, రాజానగరం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జక్కంపూడి రాజా, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ,రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తరుపున ఎన్నికల ప్రచారం చేసేందుకు గత రెండు రోజులుగా నగరంలో పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీలు అంతా ఒక తాటిపైకి వచ్చి జగన్ కు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలకు చెందిన 50 లక్షల మందికి పైగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ ఫలాలు అందుకున్నారని తెలిపారు. అలాగే 850 మంది పైగా పదవులు పొందారని అన్నారు. బిజెపి, టిడిపి, జనసేన పొత్తు అక్రమ కలయిక అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అని చెప్పుకుంటూ టిడిపి తో జతకట్టిందని ఆరోపించారు. ఆయన ఆపరేటర్ వల్లే షర్మిలారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి అవకాశం లేదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే బిజెపి, టిడిపి, ఖాతాలోకి వెళ్తాయని తెలిపారు. బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ తీసేస్తామని, ఎన్ .సీ.పీ చట్టాలు చేస్తామని చెబుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపికి ఓటు వేస్తే దేశం నుంచి ముస్లింలను తరిమి వేస్తుందని అన్నారు . పెద్ద ఓటు కాంగ్రెస్ కు చిన్న ఓటు వైసీపీకి అని కొన్ని మసీదులలో ఇమామ్ లు ప్రచారం చేస్తున్నారని అది తప్పు అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉండగా ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని అప్పుడే అనేక వేలమంది ఉద్యోగాలు పొంది మంచి స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిజెపితోనే జతకట్టాడని ఆ పార్టీ తానా అంటే తందానా అంటున్నాడని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని 14 సంవత్సరాలు పాలించిన చంద్రబాబు నాయుడు ముస్లింలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రస్తుతం ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు 7 ఎమ్మెల్యే సీట్లు ఇస్తే చంద్రబాబు నాయుడు కేవలం 3 సీట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నాడని పేర్కొన్నారు. ముస్లింలపై రాజకీయ కుట్ర జరుగుతుందని ఎన్డీఏకు ఓటు వేస్తే ముస్లింలు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వస్తే తిరిగి నిజాం సమస్యలు తలెత్తవచ్చునని, భారత దేశంలో ముస్లింలను బతకనివ్వకుండా చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సామాజికంగా వెనకబడిన ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు జరగాలంటే ఉపాధి అవకాశాలు పొందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అధికారం ఇవ్వాలని అన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వస్తే ఎన్ ఆర్ సి సిఐఏ చట్టాలు తెచ్చి ముస్లింలను పాతాళానికి తొక్కి వేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ వల్లే ముస్లింలకు రక్షణ ఉంటుందని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 30 సంవత్సరాలుగా దగ్గరగా చూసానని మంచి గుణం ఉన్న గొప్ప వ్యక్తిని మరోసారి గెలిపించాలని పిలుపు ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం నాయకులు హబీబుల్లాఖాన్ మాట్లాడుతూ బిజెపి టిడిపి జనసేన పార్టీలు తోడు దొంగలని అన్నారు. రాష్ట్రాన్ని ఎమ్మెల్సీ సీఎం రమేష్ సుజనా చౌదరి దోచుకున్నారని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, రాజమండ్రి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ రామ్, రాజానగరం ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజా రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. జరగబోయే ఎన్నికలలో 30వేలు మెజార్టీతో రాజమండ్రి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ రామ్, లక్ష ఓట్లు మెజార్టీతో రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ విజయం సాధిస్తారని జోస్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఆరిఫ్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నిజాం,సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫుల్లా ఖాన్,షబ్బీర్,రమేష్,ఎస్ కే జిలానీ, ఎస్కే బాబులు, నయీం, రబ్బాని, రాజమండ్రిలో ఉన్న మసీదుల కమిటీ సభ్యులు హాజరయ్యారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి పరమట కుమార్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

హారతులతో స్వాగతం పలికిన మహిళలు ఎంతోమంది నాయకులకు అవకాశం ఇచ్చారు తముకు కూడా ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపించాలని అమలాపురం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ అన్నారు. అమలాపురం రూరల్ మండలం సమనస,రంగాపురం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి విజల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సమనస,రంగాపురం గ్రామాల్లో మహిళలు అడుగడుగునా హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఒలుపు కార్మికులు,ఉపాధి హామీ కూలీలును కలిసి తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియా తో మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా ప్రజలు మధ్య ఉంటూ రెండు సార్లు సర్పంచ్ గా గెలిశానని ప్రజలు కష్టం తెలిసినవాడిని ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. నామినేషన్ వేసిన దగ్గర నుండి అనేకమంది బెదిరింపులకు పాల్పడుతున్నారని సామాన్యుడు ఎన్నికల్లోపోటీచేయడం నేరమా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు ఆశీస్సులు ఉన్నంతకాలం తమను ఎవరు ఏమి చేయలేరని,ఇప్పటికే కులమత ప్రాంతాలకు అతీతంగా నియోజకవర్గంలో ఉన్న ప్రజలు అండగా నిలుస్తారని శ్యామ్ కుమార్ తెలిపారు.ఇప్పటికే అమలాపురం లో అనేక సమస్యలు గుర్తించానని తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలు పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగోలు పెద్దకాపు,యళ్ల జగ్గారావు,ఇంటిపల్లి నాగబాబు,బుడ్డిగ శ్రీను,శివగంగ శ్రీను,యళ్లభద్రరావు,నాగపురాంబాబు,గుత్తుల కృష్ణ,తొత్తరమూడి నాగేశ్వరరావు,బదుగు చందు ,పరమట భీమమహేష్, పరమట శివ కుమార్ ,జిత్తుక పరమట సరస్వతి అన్నపూర్ణ కుంచే గంగాభవాని, సచిన్ ,పులుసుగంటి నాని,నక్కా బాలనాగ సురేష్ ,యళ్ల సత్యనారాయణ,. మరియు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు

# దళితులంతా వైసీపీని ఓడించాలి

### దళితుల ఆత్మగౌరవ సభలో ఆవేదన



**కాకినాడసిటీ :విశ్వం వాయిస్ న్యూస్**

దళితులకు తాను మేనమామ అంటూ వారిని హత్యలు, అత్యాచారాలు చేసినా పట్టించుకోని వైసీపీ, జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలని దళిత నేతలు పేర్కొన్నారు. దళితులపై దాడులు జరుగుతున్నా పథకాలను ఎత్తివేసినా చలించిన సీఎం జగన్, వైసీపీ చిత్తుగా ఓడించాలంటూ వారు పిలుపునిచ్చారు. బుధవారం కాకినాడ సూర్య కళామందిరంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో దళితుల ఆత్మగౌరవ సభ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జాతిపిత మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దళిత నాయకులు ప్రసంగించారు. అధికార వైసీపీ ప్రభుత్వం హయాంలో దళితులపై హత్యలు, అత్యాచారాలు బాగా పెరిగిపోయాయన్నారు. దళితులపై దాడులు చేసిన వారు, చంపిన వారు వైసీపీ ప్రభుత్వంలో బయట ఆనందంగా తిరుగుతున్నారన్నారు. అలాగే దళితుల అభివృద్ధికి సంబంధించి 27 పథకంలను రద్దు చేశారని, అంబేద్కర్ విదేశీ విద్యను కూడా తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల మౌలిక సదుపాయాల కోసం వారి ప్రాంతాలలో అభివృద్ధికి నిమిత్తం కేంద్రం కేటాయించిన నిధులను పక్కదారి పట్టించి జగన్ దళితులకు అన్యాయం చేశారన్నారు. కాకినాడలో దళిత యువకులకు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అలవాటు చేసి బానిసలుగా మార్చిన సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలంటూ పిలుపునిచ్చారు. అందరూ రానున్న ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీలను గెలిపించాలని దళితులను అభ్యర్థించారు. ఈ సమావేశంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, బచ్చల కామేశ్వరరావు, పిల్లి శివ, వల్లూరు సత్తిబాబు, సబ్బతి ఫణీశ్వరరావు, ఏడిద కృష్ణ, బోడపాటి కాంతం, సుజాత, మరియ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ రోడ్ షో లో సంపూర్ణ మద్దతు దిశగా కరప మండలం

### ఖాళీ అవుతున్న కరప మండల వైసీపీ నావ

**కరప :విశ్వం వాయిస్ న్యూస్**



కరప మండలం కరప గ్రామం జనసేన, టీడీపి %ు% బీజేపీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ రోడ్ షోలో పాల్గొని ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం నానాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలో పడేసారు, యువతకు ఉద్యోగావకాశాలు లేవు, రాష్ట్రాన్ని గంజాయి మయంగా మార్చేశారు, యువత జీవితాలు నాశనం చేశారు పథకాల పేర్లతో రాష్ట్రాన్ని దోచుకున్నారని నానాజీ తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పాలని పేపకాయల పాలెం మరియు రామ కంచి నగర్ ప్రాంతాలలో ప్రచారం చేస్తూ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేస్తూ గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించిన కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన, టీడీపి %ు% బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) అశేష జనవాహిని మధ్య సాగిన ఈ ప్రసారంలో స్వచ్ఛందంగా బైక్ ర్యాలీలు ఏర్పాటు చేసుకుంటున్న యువత ఈ .ప్రచారంలో జనసేన, టీడీపి %ు% బీజేపీ పార్టీల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు జన సైనికులు మరియు వీర మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైసిపి గ్రామ కమిటీ దళిత నాయకుడు మనెల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో చీపురుపల్లి అచ్చయ్యపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

**సీతానగరం, విశ్వం వాయిస్ దినపత్రిక :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చీపురుపల్లి మరియు అచ్చియ్యపాలెం గ్రామాల్లో దళిత నాయకుడు మరియు వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ మనెల్లి వెంకట్రావు అధ్యక్షతన ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు మరొకసారి అవకాశం ఇవ్వాలంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా మనెల్లి వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించి వైఎస్ జగన్మోహన్రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలని బడుగు బలహీన వర్గాల ప్రజలను కోరుతున్నామన్నారు. సంక్షేమం,అభివృద్ధి కేవలం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలోనే సాధ్యమన్నారు. 30కి పైగా సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. చంద్రబాబు వస్తే రాష్ట్రాన్ని దోచుకోవడం చేయడమే కాకుండా రాష్ట్రం 30ఏళ్ల వెనక్కు వెళ్తుందన్నారు. 14ఏళ్ల ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనకు గుర్తుగా ఒక్క సంక్షేమ పథకం కూడా లేదన్నారు. ఉన్న పథకాలను నిర్వీర్యం చేయడం,తన వర్గం వారికి దోచిపెట్టడమే చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. గతంలో రైతులకు,డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అని చెప్పి చేయకుండా నిలువునా మోసం చేశారన్నారు. ఇప్పుడు అమలు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని చంద్ర బాబు చెప్పేవి సూపర్ సిక్స్ కాదని,ఆరు మోసాలని అన్నారు. రాజానగరం



నియోజకవర్గంలో దళిత ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే ఏడాదికి రూ. 2లక్షల కోట్లు అవసరమని,కాబట్టి చంద్రబాబు ఒక్క హామీ కూడా అమలు చేయలేరన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజాను గెలిపించేందుకు ఒకటవ నెంబర్ పై తమ ఓటును వేయాలని ఎంపీ అభ్యర్థి అయిన గూడూరి శ్రీనివాస్ ను గెలిపించేందుకు మూడో నెంబర్ పై తమ ఓటును వేయాలని అన్నారు. సచివాలయ,వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలనను చేరువ చేశారన్నారు. అర్హులందరికీ నవరత్నాల పథకాలు చేరువయ్యాయన్నారు. విద్య,వైద్య,వ్యవసాయ రంగాలతో పాటు మహిళా సాధికారతకు పెద్దపీట వేశారన్నారు. సంక్షేమం,అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే జగన్ ను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అలాగే రాజానగరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన జక్కంపూడి రాజాను మనం గెలిపించుకుంటే మంత్రిగా ఆయన తిరిగి వచ్చి రాజానగరం నియోజకవర్గం దిశా దశా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి మనమంతా సహకరించిన వారమవుతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి జగన్మోహన్ రెడ్డి అంటే ఎంతో అభిమానమని అందుకే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జగన్ మీటింగ్ స్వచ్ఛందంగా వందలాదిమంది చీపురుపల్లి,అచ్చియ్యపాలెం గ్రామాల నుండి స్వచ్ఛందంగా తరలి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మనెల్లి మరియమ్మ,వడితే పార్వతి,బుక్యా లక్ష్మి,డొక్కా సురేష్,అంబటి రమేష్,కడారపు మునికాంత,పిండి సూర్య కుమారి,వేములూరి ఏసు, మార్గాని నాగు,మెప్పెల్లి నాగేశ్వరి,మనెల్లి శ్రీను తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనార్టీలకు ద్రోహం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి..

## 12 రకాల సంక్షేమ పథకాలు ఎత్తివేసిన జగన్ కు బుద్ధి చెప్పాలి...బిలి

## అమలాపురం పార్లమెంట్ అసెంబ్లీ కూటమి అభ్యర్థులకు మద్దతు పలికిన ముస్లీంలు..



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
సీఏఏ, ఎన్నార్సీలకు పార్లమెంట్లో మద్దతు ఇచ్చి మైనార్టీల ఓట్లు కోసం నా మైనార్టీలు అంటూ ముస్లింలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మభ్యపెడుతున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్ విమర్శించారు. బీజేపీ ప్రవేశపెట్టిన పౌరసత్వం సవరణ బిల్లుకు మద్దతునిచ్చి ఇప్పుడు మాట మారుస్తూ ఎన్డీఏ కూట పార్టీలను ముస్లింలకు బూచిగా చూపిస్తున్నారని షరీఫ్ ఆరోపించారు. ముస్లిం ల పక్షాన నిలబడి ఏ అన్యాయం జరగకుండా అండగా నిలబడే దమ్మున్న నాయకుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు అని ధీమా వ్యక్తం చేశారు.
ముస్లిం మైనార్టీల సంక్షేమం టిడిపి కూటమితోనే సాధ్యమని షరీఫ్ తెలిపారు. బుధవారం అమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన ఉమ్మడి మైనార్టీ నాయకుల తో జరిగిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిం రిజర్వేషన్ల విషయంలో జగన్ రెండు నాల్కల ధోరణి అవలంభిస్తున్నారని, నా మైనార్టీలు అంటూ కపట ప్రేమ నటిస్తున్నారన్నారు. ముస్లింలపై జగన్ కు అంత ప్రేమే ఉంటే వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు ముస్లిం రిజర్వేషన్ పై సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకోమని ఎందుకు చెప్పలేకపోయారని ఆయన విమర్శించారు.

**మైనార్టీల సంక్షేమ పథకాలు తొలగించిన జగన్..**

మైనార్టీలకు అండగా నిలబడతానని 2019లో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నీ తుంగలో తొక్కారని మండిపడ్డారు..
గతంలో చంద్రబాబు పాలనలో ముస్లీలంకు ఇచ్చే 12 రకాల సంక్షేమ పథకాలను జగన్ ఎత్తివేశారని, చివరకు రంజాన్ కు ఇచ్చే రంజాన్ తోఫా కూడా తీసివేసిన నమ్మకద్రోహి జగన్ అన్నారు. ముస్లీం యువతకు చేయూతనిందంచే సబ్సిడీపై ఇచ్చే కార్పోరేషన్ రుణాలు ఎత్తివేసి అన్యాయం చేశారని, ముస్లీంకు పవిత్ర స్థలాల్కెన మసీదుల మరమ్మత్తులకు గ్రామీణ ప్రాంతాలకు రూ,15,000 పట్టణాలు, నగరాల్లో ఉన్న మసీదులకు రూ.25 వేలు ఇచ్చే లబ్ధిని కూడా తొలగించి ముస్లీంలకు ద్రోహం చేశారన్నారు. ముస్లీం వివాహాలకు సంబందించి గతంలో టీడీపీ ప్రభుత్వం అందించిన దుల్హన్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు అనేక నిభందనలతో అర్హులకు కూడా లబ్ధి అందకుండా మోసం చేశాడని మండిపడ్డారు. ఇలా అన్ని విషయాల్లోనూ ముస్లీంలను దగాచేసిన ఈ అరాచక వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంతోనే ముస్లీంలకు న్యాయం జరుగుతోందని అమలాపురం పార్లమెంట్ అభ్యర్థిగా గంటి హరీష్ మాధుర్ను పార్లమెంట్ పరిధిలోని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులను ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మహమ్మద్ బషీర్. అమలాపురం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అమీర్. రాజోలు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖాదర్ (రహీం) రామచంద్రపురం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మీర్ ఖాసీం హుస్సేన్ బాబు. తెలుగుదేశం పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాజా షరీఫుద్దీన్. టిడిపి నాయకులు షేక్ జహంగీర్. మహమ్మద్ మోబిన్. జనసేన అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మహబూబ్ షరీఫ్. మహమ్మద్ షఫీ ఉల్లా. మహమ్మద్ మునవర్ షేక్ కరీముల్లా బాబా తదితరులు పాల్గొన్నారు

# ఓడలరేవు గ్రామం లో ప్రారంభం అయిన గడప గడపకు ప్రచారం....

## మంత్రి విశ్వరూప్, ఎంపీ వర ప్రసాద్ ను గెలిపించండి.....

## ఓడలరేవు వైస్సార్సీపీ శ్రేణులు :





**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలో జగన్ కోసం "మేము సిద్ధం" గడపగడపకు ప్రచారం మంగళవారం, బుధవారం మరిడమ్మ సెంటర్, రామాలయం వీది, అంబేద్కర్ నగర్,న్యాపతివారి పేట లలో వై ఎస్ అర్ సి పి విడుదలచేసిన మేనిపెస్టో కరపత్రం పంపిణీ చేసి , అమలాపురం అసెంబ్లీ మరియు పార్లమెంట్ అభ్యర్థులు పినిపే విశ్వరూప్, రాపాక వరప్రసాద్ లను ఫ్యాన్ గుర్తు పై ముద్రవేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బ్యాలెట్ నమూనాలు, గోడ పత్రాలు, ప్రజల మద్దతుతో మిస్సేడ్ కాల్ ద్వారా పార్టీ ప్రచారకర్తలుగా భాగస్వాములను చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త, వైస్సార్సీపీ జిల్లా కొ ఆర్డినేటర్ మల్లాడి ఉమామహేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మధుర కుమారస్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు చిలకలపూడి సూరిబాబు, అయినగడ్డ శేషయ్య, సొసైటీ ప్రెసిడెంట్ చోళ్లంగి రాధాకృష్ణ,పెచెట్టి బాబ్జి, మధుర మీరాసాహెబ్, పోతుల మురళి,పి వర్మ,కామేశ్వరరావు,బుజ్జి, సతీష్, ఏడుకొండలు, రమణ, వాసర్ల శ్రీను, కామడి పండు,బాబులు,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో ముస్లింల సంక్షేమం లేదు

## జగన్ వల్లే ముస్లింలకు రక్షణ

## రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ల ఆజం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:**
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే ముస్లింలకు రక్షణ సాధ్యమని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ల ఆజం పేర్కొన్నారు.గురువారం రాజమహేంద్రవరం జాంపేటలోని హబీబుల్లాఖాన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మార్గాని భరత్ రామ్, రాజానగరం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న జక్కంపూడి రాజా, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ,రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తరుపున ఎన్నికల ప్రచారం చేసేందుకు గత రెండు రోజులుగా నగరంలో పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ,బీసీలు అంతా ఒక తాటిపైకి వచ్చి జగన్ కు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు చెందిన 50 లక్షల మందికి పైగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ ఫలాలు అందుకున్నారని తెలిపారు. అలాగే 850 మంది పైగా పదవులు పొందారని అన్నారు.బిజెపి, టిడిపి, జనసేన పొత్తు అక్రమ కలయిక అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అని చెప్పుకుంటూ టిడిపి తో జతకట్టిందని ఆరోపించారు.ఆయన ఆపరేటర్ వల్లే షర్మిలారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి అవకాశం లేదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే బిజెపి, టిడిపి, ఖాతాలోకి వెళ్తాయని తెలిపారు. బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ తీసేస్తామని,ఎన్.సీ.పీ చట్టాలు చేస్తామని చెబుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.బిజెపికి ఓటు వేస్తే దేశం నుంచి ముస్లింలను తరిమి వేస్తుందని అన్నారు.పెద్ద ఓటు కాంగ్రెస్ కు చిన్న ఓటు వైసీపీకి అని కొన్ని మసీదులలో ఇమామ్ లు ప్రచారం చేస్తున్నారని అది తప్పు అని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉండగా ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని అప్పుడే అనేక వేలమంది ఉద్యోగాలు పొంది మంచి స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిజెపితోనే జతకట్టాడని ఆ పార్టీ తానా అంటే తందానా అంటున్నాడని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని 14 సంవత్సరాలు పాలించిన చంద్రబాబు నాయుడు ముస్లింలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రస్తుతం ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు 7 ఎమ్మెల్యే సీట్లు ఇస్తే చంద్రబాబు నాయుడు కేవలం 3 సీట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నాడని పేర్కొన్నారు.



ముస్లింలపై రాజకీయ కుట్ర జరుగుతుందని ఎన్డీఏకు ఓటు వేస్తే ముస్లింలు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వస్తే తిరిగి నిజాం సమస్యలు తలెత్తవచ్చునని, భారత దేశంలో ముస్లింలను బతకనివ్వకుండా చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సామాజికంగా వెనకబడిన ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు జరగాలంటే ఉపాధి అవకాశాలు పొందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అధికారం ఇవ్వాలని అన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వస్తే ఎన్ ఆర్ సి సిఐఏ చట్టాలు తెచ్చి ముస్లింలను పాతాళానికి తొక్కి వేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ వల్లే ముస్లింలకు రక్షణ ఉంటుందని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 30 సంవత్సరాలుగా దగ్గరగా చూసానని మంచి గుణం ఉన్న గొప్ప వ్యక్తిని మరోసారి గెలిపించాలని పిలుపు ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం నాయకులు హబీబుల్లాఖాన్ మాట్లాడుతూ బిజెపి టిడిపి జనసేన పార్టీలు తోడు దొంగలని అన్నారు. రాష్ట్రాన్ని ఎమ్మెల్సీ సీఎం రమేష్ సుజనా చౌదరి దోచుకున్నారని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, రాజమండ్రి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ రామ్, రాజానగరం ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజా రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. జరగబోయే ఎన్నికలలో 30వేలు మెజార్టీతో రాజమండ్రి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ రామ్, లక్ష ఓట్లు మెజార్టీతో రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ విజయం సాధిస్తారని జోస్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఆరిఫ్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నిజాం,సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిఫుల్లా ఖాన్,షబ్బీర్,రమేష్,ఎస్ కే జిలానీ, ఎస్కే బాబులు, నయీం, రబ్బాని, రాజమండ్రిలో ఉన్న మసీదుల కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# కేబుల్ ఆపరేటర్లకు వైసీపీ ప్రభుత్వంలోనే న్యాయం

## మరింత సంక్షేమానికి కృషి చేస్తా

## రాజమండ్రి ప్రస్తుత ఎంపీ భరత్ హామీ..



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ దినపత్రిక:** కేబుల్ ఆపరేటర్లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే ఒక భరోసా కనబడిందని రాజమండ్రి సిటింగ్ ఎంపీ,సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు.బుధవారం నగరంలో ని రౌతు తాతాలు కల్యాణ మండపం లో నగర కేబుల్ ఆపరేటర్ల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు,పార్టీ అబ్జర్వర్ రావిపాటి రామచంద్రరావు,కేబుల్ ఆపరేటర్ల సంఘ ప్రతినిధులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.ముఖ్య అతిథి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ గత ఎన్నికలలో టీడీపీయే కనుక అధికారంలోకి ఖర్మకాలి వస్తే కేబుల్ ఆపరేటర్ల పరిస్థితి చాలా దుర్భరంగా ఉండేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కేబుల్ వర్కర్స్ సరైన ఉపాధి లభించక రోడ్డున పడేవారని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలు, వివిధ రంగాలలో పనిచేసే వారికి చేతనైనంత సహాయ సహకారాలు అందించి,ఆర్ధికంగా ఆదుకునేందుకు కృషి చేస్తున్న విషయం తెలిసిందే అన్నారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు పలు డిమాండ్లు తన దృష్టికి తీసుకొచ్చారని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి జగనన్నకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. తప్పనిసరిగా మీ సంక్షేమాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మాటిచ్చారు. కేబుల్ వర్కర్స్ కు ఈఎస్ఐ సభ్యత్వం వచ్చేలా సంబంధిత అధికారులతో ఎన్నికలయ్యాక మాట్లాడతానని చెప్పారు. అలాగే సంఘ సమావేశాల నిర్వహణకు వీలైన సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. నగరంలో ఎంపీగా చేసిన అభివృద్ధిని వివరించారు. సిటీ ఎమ్మెల్యేగా మీరంతా ఆశీర్వదించి గెలిపిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.
నగరంలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపి అణచివేస్తానని చెప్పారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్స్, పచ్చబొట్లు బ్యాచ్ ఇటువంటి తప్పుడు మార్గాలలో నడిచే ఎవర్నీ నేను ప్రోత్సహించనని చెప్పారు. నగరంలో అలజడులు, అశాంతి సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు కొంతమంది స్వార్ధ రాజకీయ నాయకుల అండదండలతో వీరంతా పెట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా గెలుపొందగానే ప్రధానంగా ఇటువంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి పోలీసుల సహకారంతో అణచివేస్తానని, రాజమండ్రి ప్రశాంత నగరంగా, ప్రజలంతా సుఖ సంతోషాలతో హ్యాపీగా ఉండేటందుకు కావాల్సిన అన్ని చర్యలూ పకడ్బందీగా తీసుకుంటానని ఎంపీ భరత్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఇసుకపల్లి సత్యనారాయణ,నందెం సుబ్బారావు, ప్రసాదుల హరినాథ్, వాసంశెట్టి నాగేశ్వరరావు,పంపన శ్రీను,గారపాటి సూర్యనారాయణ,వాకచర్ల కృష్ణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# పోస్టల్ బ్యాలెట్లో ఓటు వినియోగించుకున్న ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:**
రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్స్ (విద్యార్థులు)సోమవారం 13వ తారీఖున జరగబోయే జనరల్ ఎలక్షన్స్ సందర్భంగా ముందుగానే పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అని కళాశాల ప్రిన్సిపాల్ తేతలి సత్య సౌందర్య అన్నారు.స్థానిక ఆర్ట్స్ కళాశాల బుద్ధభవన్ లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును మొదటిసారిగా రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఉత్సాహంగా వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మాట్లాడుతూ మాకు మొదటిసారిగా ఓటు హక్కు ఎలక్షన్ కమిషన్ వారు ద్వారా వచ్చిందని సోమవారం 13వ తారీకు జరగబోయే జనరల్ ఎలక్షన్స్ లో రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ద్వారా వాలంటీర్లుగా ఎలక్షన్ కమిషన్ వారు కేటాయించిన వివిధ ఎలక్షన్ పోలింగ్ స్టేషన్ లో సేవలు అందించడానికి నియమించబడ్డామని అందువలన ఎలక్షన్ కమిషన్ వారు ముందుగానే తమకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కేటాయించి ముందుగానే ఓటు వేయడానికి అనుమతిని ఇచ్చారని చెబుతూ ఈ విధంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా మొదటిసారిగా ఓటు వేయడం చాలా ఆనందంగా ఉందని రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు అన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవడానికి వచ్చిన వారికి ఎలక్షన్ కమిషన్ చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని ఎక్కడ అసౌకర్యం కలగలేదని ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు అంటూ ఫెసిలిటేషన్ సెంటర్లో ఎక్కడికక్కడ కౌంటర్లు పెట్టి పోస్టల్ ఓటు ఏ విధంగా వినియోగించుకోవాలి వాటికి సంబంధించిన పేపర్లు ఏ విధంగా ఫిలప్ చేయాలి అనేవి ఎలక్షన్ అధికారులు చక్కగా వివరించి చెప్పారని అన్నారు.కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ పీ.ఓ డి.వి. వెంకట రావు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పోస్టల్ ఓటు వేయడానికి పూర్తి సహాయ సహకారాలు అందించారు.

# జగన్ కి మైనార్టీలు మద్దతివ్వాలి

## ముస్లిం రిజర్వేషన్స్ తెస్తారు ..సంక్షేమం కొనసాగుతుంది

## సీఎం జగన్ ని కల్సి వచ్చిన రుక్యా సయ్యద్ వెల్లడి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:** ముస్లింల సంక్షేమాన్ని కాంక్షించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మైనార్టీలంతా మద్దతిచ్చి మరోసారి గెలిపించాలని రాజమండ్రికి చెందిన రుక్యా సయ్యద్ విజ్ఞప్తి చేసారు. అడ్వకేట్ ఖాదర్ కుమార్తె అయిన రుక్యా సయ్యద్ మంగళవారం సీఎం జగన్ ని కలుసుకుని మైనార్టీలకు ఇస్తున్న ప్రాధాన్యత, చేస్తున్న కార్యక్రమాల గురించి ఆమె ప్రస్తావించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా రాజమండ్రిలో రుక్యా సయ్యద్ మీడియాతో మాట్లాడుతూ మైనార్టీలకు ఎప్పుడూ తన సహకారం ఉంటుందని, సీఎం చెప్పారని అన్నారు. ముస్లిం రిజర్వేషన్స్ అమలు చేస్తానని సీఎం చెప్పారని, అలాగే ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారని రుక్యా సయ్యద్ తెలిపారు. దీంతో సీఎం ని మనస్పూర్తిగా అభినందించినట్లు ఆమె చెప్పారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయడం ద్వారా మరోసారి జగన్ ని సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు

# జనం గుండెల్లో జగన్

## రాష్ట్రంలో "ఫ్యాన్" గాలికి ఎదురు లేదు

## గెలుపు... ఆధిక్యం వైకాపాదే

## సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ది

## కొంతమూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి వేణు, డా.గూడూరి శ్రీనివాస్

**కొంతమూరు,విశ్వం వాయిస్ దినపత్రిక:**
రాష్ట్రంలో ఫ్యాన్ గాలికి ఎదురు లేదని త్వరలో జరగనున్న ఎన్నికల్లో గెలుపు తో పాటు ఆధిక్యం కూడా తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి మరియు వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణలి అన్నారు.రాజమండ్రి రూరల్ మండలం కొంతమూరు గ్రామం చెంచుకాలనీ తదితర ప్రాంతాల్లో మంత్రి వేణు బుధవారం ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్,రాష్ట్ర పచ్చదనం... సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని



ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి జగన్ ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పాలన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి జగన్ను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మంత్రి వేణు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమన్నారు. జగన్ పాలనలో లక్షలాదిమందికి ఇళ్ల స్థలాలు పట్టాలు అందించడమే గాక పరిపాలన వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చి పేదవాడికి మంచి చేసిన ఘనత మన వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రతి రంగంలోనూ తన ముద్ర కనపడేలా వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం,వైద్య రంగం, పర్యటక రంగాలలో అనేక మార్పులు తీసుకొచ్చి ప్రతి రంగం సర్వతో ముఖాభివృద్ధి చెందాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నారన్నా రు.సీఎం జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే ధైర్యం లేక చంద్రబాబు నాయుడు జనసేన, బీజేపీ పార్టీలతో పొత్తు పెట్టుకుని గెలుపే లక్ష్యంగా ముందుకు వస్తున్నాయని ప్రతిపక్షాల పార్టీల ఆశలు ఆవిరి అవకతప్పదన్నారు.ప్రజలకు మంచి చేసిన పార్టీకి ప్రజలలో ఆదరణ ఎప్పుడు ఉంటుందని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నియోజక వర్గం లో గెలుపు కోసం ఆలోచించడం లేదని అత్యధిక మెజార్టీయే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. సచివాలయం కేంద్రంగా అభివృద్ధి సంక్షేమాన్ని అమలు చేసి ఇంటికే సంక్షేమాన్ని అందించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు.31 లక్షల ఇళ్లు మంజూరు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రానికి పేరు తీసుకొచ్చారన్నారు. విద్య, వైద్యానికి పెద్దపీట వేసారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చింది విజన్ ఉన్న మన జగనన్న మాత్రమేనని... జగనన్న పాలనతో మన కుటుంబాల్లో మంచి మార్పు వచ్చిందన్నారు. ఆ మార్పు కొనసాగేందుకు మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపు. ఇంట్లో ఫ్యాన్ ఉండాలి..సింక్లో గ్లాస్ ఉండాలి.. ఇంటి బయట సైకిల్ ఉండాలి...జనం గుండెల్లో జగన్ ఉండాలి.. అంటూ ఉత్సాహపరిచారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్న ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించిన వలసిందిగా కోరారు. నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నా రన్నారు. కుల మత వర్గ బేధాలు



లేకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగా ఇంటికే సంక్షేమ లబ్ధి అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ కు మాత్రమే దక్కుతుందన్నారు. మరోసారి జగనన్నను ఆశీర్వదించండి..ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలుపించి జగన్ను ముఖ్యమంత్రి చేయాలని మంత్రి వేణు పిలుపునిచ్చారు.ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చెయ్యని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సాధ్యమైందన్నారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో మీ ఇంటి బిడ్డగా జగనన్న ప్రతి ఒక్కరికి సంక్షేమా అందించారన్నారు.

**మండుటెండలో ఎన్నికల ప్రచారం :**

మే 13న పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో మండుటెండ ను సైతం లెక్కచేయకుండా మంత్రి వేణు ఇంటింట ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు జై జగన్ అంటూ సంక్షేమ పథకాలు..అభివృద్ధి పనులు.. జగనన్న అందించిన సుపరిపాలన..సామాజిక సాధికారత.. తదితర అంశాలతో కూడిన కరపత్రాలను చేతపట్టుకుని ప్రతి ఇంటింటికి తీసుకువెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. గత ఐదేళ్లుగా వివిధ పథకాలను నేరుగా ఇళ్లకే అందిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని కొనసాగించడానికి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ విష్ణు,డాక్టర్ ఆలీ, చెరుకూరి సత్యనారాయణ, అత్తిలి భీమశంకరం,పడాల ప్రసాద్, షేక్ చానా,షేక్ బాజీ, పరిమి దుర్గరావు, వాకపల్లి సుదర్శన్, పినమరెడ్డి సూర్య చంద్రరావు, గాబ్రియల్,ఖరిముల్లా,లాయర్ శ్రీను, కోల్లి బాబీ, సేనాపతి వాణి,భాషా,వీర్ల యేసు,ముజ్జు,మౌళాలీ,చిన్నోడు, అల్లాడ గణేష్,నల్లమిల్లి సుబ్బరావు, ఐనం శ్రీనివాస్,తీటి ప్రసాద్, మానుకోండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# డియర్ స్టూడెంట్స్'లో నయనతార

నయనతార, నివిన్ పౌలీ జంటగా నటిస్తున్న వినోదాత్మక చిత్రం 'డియర్ స్టూడెంట్స్. సందీప్ కుమార్, జార్జ్ ఫిలిప్‌రారు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా షఉటింగ్ ప్రారంభమైంది. ఈ విషయాన్ని నయన్ సామాజిక మాధ్యమాల వేదికగా తెలిపింది. నివిన్, నయన జంటగా 2019లో వచ్చిన 'లవ్ యాక్షన్ డ్రామా' ప్రేక్షకుల్ని అలరించింది. ఇన్నేళ్లకు మళ్లీ ఈ జోడీ నటిస్తున్న 'డియర్ స్టూడెంట్స్' కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో నయనతార టీచర్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈమె నటించిన 'టెస్ట్' విడుదలకు సిద్ధంగా ఉంది



# బికినీలో హీట్

బాలీవుడ్ బ్యూటీ శామా సికిందర్ ఇన్ న్ స్టా సెన్సేషన్ తెలిసిందే. ఎలాంటి డిజైనర్ లో నైనా శామా సెగలు పుట్టిం చాల్సిందే. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి. హీటెక్కించే ఘాటు ఫోజుల్లో కిక్కు ఏమాత్రం తగ్గదు. డిజైనర్ దుస్తులేసినా..చీర కట్టినా షామా బ్యూటీకి తిరుగుండదు. %ట్రెండ్ ని ఫాలో అవ్వడం కాదు..ట్రెండ్ ని సెట్ చేసే టైపు. ఈ మధ్య కాలంలో శామా వేడి మరింత రెట్టింపు చేసింది. పోటీని తట్టుకుని నిలవాలంటే? ఆ మాత్రం తప్పదంటూ ముందుకు సాగిపోతుంది. తాజాగా అమ్మడు మరోసారి టూ పీస్ ట్రీట్ షురూ చేసింది. ఇదిగో ఇక్కడిలా చిలకాకు పచ్చ రంగు పీస్ లో సొగసరి ఘాటు అందాల్లో చిత్తు చేస్తోంది. పూల్ లో నడుము లోతు అందాల విందు కుర్రాళ్లకే సొంతం అనేసింది. ఉదాయనే సన్ సెట్ లో ఇలా మురిపిస్తుంది. సూర్యరశ్మిని వెంబడించడం.. అలలు చేయడం.. సాధారణ క్షణాల్లో ఆనందాన్ని పొందడం అంటూ ఆ ఫోటోని ఉద్దేశించి క్యాప్షన్ కూడా పోస్ట్ చేసింది. ఆకర్షణీయ మైన లుక్ లో శామా అందం యువతని కవ్విస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. శామా అందాలకి కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. స్మోకింగ్ హాట్%శొ%బాంబ్ ఫైర్..హాట్ అండ్ స్పైసీ అంటూ కామెంట్లు గుప్పిస్తున్నారు.



# త్వరలో జాన్వీ పెళ్లి?

బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్నారని ప్రచారం సాగుతోంది. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్ కుమార్ షిండే మనవడు శిఖర్‌తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం. ఇటీవల 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో పాల్గన్న జాన్వీ తన ఫోన్‌లో స్పీడ్ డయల్ లిస్ట్ నంబర్లను ప్రస్తావిస్తూ.. తన తండ్రి, చెల్లి, శిఖర్ పేర్లు చెప్పారు. అలాగే 'మైదాన్' సినిమా ప్రీమియర్ షోలో ఆమె 'శిఖు' (శిఖర్ పహాడియా) అనే లోగో ఉన్న నెక్లెస్ వేసుకొచ్చారు. ఆ ఫొటోలు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి.

# సంజూ శాంసన్‌కు భారీ జరిమానా విధింపు



%రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్‌కు భారీ జరిమానా పడింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తనను ఔట్‌గా ప్రకటించడంతో థర్డ్ అంపైర్ పట్ల అసంతృప్తి వ్యక్తం చేయడంతో మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించారు. రాజస్థాన్ బ్యాటింగ్ ఇన్నింగ్స్ 16వ ఓవర్ నాలుగవ బంతిని క్రీజులో ఉన్న సంజూ శాంసన్ భారీ షాట్ ఆడాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాడు షాయ్ హొప్ బౌండరీ లైన్ వద్ద క్యాచ్ పట్టాడు. దీంతో నిర్ణయాన్ని థర్డ్ అంపైర్‌కు అప్పగిస్తూ ఫీల్డ్ అంపైర్లు కేఎన్ అనంతపద్మనాభన్, ఉహాస్ గాంధే రిఫర్ చేశారు. మూడు నాలుగు కెమెరా యాంగిల్స్‌లో పరిశీలించిన థర్డ్ అంపైర్ మైఖేల్ గోఫ్.. సంజూ శాంసన్ ఔట్‌గా తేల్చారు. ఈ నిర్ణయం పట్ల సంజూ శాంసన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఫీల్డ్ అంపైర్ల వద్దకు వెళ్లి తన అసంతప్తిని వ్యక్తం చేశాడు. ఈ విధంగా వ్యవహరించడం ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కిందకి వస్తుంది కాబట్టి సంజూ శాంసన్‌కు జరిమానా విధించారు. మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించారు. సంజూ శాంసన్ ఔటవ్వడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. రాజస్థాన్ రాయల్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ 20 పరుగుల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే.

## నా సలహా వాళ్లకు నచ్చకపోవచ్చు, కానీ టీమిండియాకు అతడే కీలకం: బ్రియాన్ లారా



ఐసీసీ టోర్నమెంట్లలో టీమిండియా ఎక్కువగా స్టార్ ఆటగాళ్ల పైనే ఆధారపడుతుందని, అలా కాకుండా పూర్తి గేమ్ ప్లాన్‌తో ముందుకెళ్లాలని విండీస్ దిగ్గజ క్రికెటర్ బ్రియాన్ లారా సూచించాడు 2007లో జరిగిన తొలి ఎడిషన్‌లో తప్ప టీమిండియా మళ్లీ టీ-20 ప్రపంచకప్ అందుకోలేదు. వచ్చే నెల అమెరికా-వెస్టిండీస్‌లో జరిగే టీ-20 ప్రపంచకప్‌లో గెలిచేందుకు టీమిండియా ఛాన్స్ ఉందని, అయితే మేనేజ్‌మెంట్ కొన్ని మార్పులు చేసుకోవాలని లారా సూచించాడు. జట్టు అంతా సూపర్ స్టార్‌లతో నిండిపోయినప్పుడు ఏం చేయాలో తెలియదు. ప్లాన్‌ను మర్చిపోయి ఆ స్టార్ల మీదే ఆధారపడాల్సి ఉంటుంది. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఎవరి పాత్ర ఏంటో అందరికీ స్పష్టంగా చెప్పాలి. టీ-20 ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టు బాగుంది. అనుభవం, యువ ఉత్సాహం కలిగిన ఆటగాళ్లున్నారు. ఈ టీమ్‌కు ప్రపంచకప్ గెలిచే సత్తా ఉంద%--%ని లారా అన్నాడు. %--%బ్యాటింగ్ ఆర్డర్ విషయంలో టీమిండియా కొన్ని మార్పులు చేసుకోవాలి. సూపర్ ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్‌ను మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దింపాలి. కోహ్లీ నాలుగో స్థానానికి మారాలి. నా సలహా కెప్టెన్, కోచ్‌కు నచ్చకపోవచ్చు. కానీ, సూర్యను టాపార్డర్‌లో ఆడిస్తే మంచిది. టీ20 అత్యుత్తమ ప్లేయర్ ముందుగా బ్యాటింగ్‌కు దిగితే అద్భుతాలు చేయగలడని లారా పేర్కొన్నాడు.

# అటు ఫ్రేజర్.. ఇటు అభిషేక్

## ఢిల్లీ క్యాపిటల్స్ 221/8



న్యూఢిల్లీ: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-17లో ప్లే ఆఫ్స్ అవకాశాలు సజీవంగా తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. అభిషేక్ పొరెల్(65), జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(50)లు రాజస్థాన్ బౌలర్లను ఉతికారేశారు. వీరిద్దరి అర్ధసెంచరీలకి తోడు చివర్లో స్టబ్స్(41) చెలరేగడంతో ఢిల్లీ నిర్ణీత ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. తొలి వికెట్‌కు ఫ్రేసర్, అభిషేక్ 4.1ఓవర్లలో 60పరుగులు చేసి గట్టి పునాది వేశారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకి శు భారంభం దక్కింది. ఆసీస్ యువ ఓపెనర్ జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(50బీ 20బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లు) క్రీజ్‌లో ఉన్నంత సేపు విధ్వంసం సృష్టించాడు. బౌల్ట్ వేసిన తొలి ఓవర్లో ఒకటే ఫోర్ కొట్టినా.. ఆ తర్వాత సందీప్ శర్మ, అవేశ్ ఖాన్‌లను ఉతికేశాడు. ఆవేశ్ వేసిన నాలుగో ఓవర్లో రెచ్చిపోయిన మెక్‌గుర్క్ వరుసగా.. 4, 4, 4, 6, 4, 6 బాది అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఫ్రెజర్ కేవలం 20 బంతుల్లోనే అర్ధసెంచరీని కొట్టాడు. దీంతో ఈ సీజన్‌లో మరోదఫా ఫ్రెజర్ 20బంతుల్లోనే అర్ధసెంచరీని నమోదు చేశాడు. అశ్విన్ ఓవర్లో మెక్‌గుర్క్ కవర్ డ్రైవ్ ఆడి ఫెరారీ చేతికి చిక్కాడు. దాంతో 60పరుగుల వద్ద ఢిల్లీ తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన షా%ఎ% హొప్(1) రనౌట్ కాగా.. అక్షర్ పటేల్(15)ను అశ్విన్ బోల్తా కొట్టించాడు. ఆ దశలో మరో ఓపెనర్ అభిషేక్ పొరెల్(65) ధాటిగా ఆడుతూ బౌండరీలతో చెలరేగాడు. కెప్టెన్ రిషభ్ పంత్(15)తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించాడు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్(41బీ 20బంతుల్లో 3ఫోర్లు, 3సిక్సర్లు) వీరవిహారం చేశాడు. చాహల్ వేసిన 18వ ఓవర్లో స్వీప్ షాట్లతో మూడు ఫోర్లు, ఆఖరి బంతికి సిక్సర్ బాది 21పరుగులు పిండుకున్నాడు. గుల్బదిన్(19)తో కలిసి 45పరుగులు జోడించారు. సందీప్ వేసిన 20వ ఓవర్లో సిక్స్ బాది ఢిల్లీకి భారీ స్కోర్ అందించాడు. ె20 వరల్డ్ కప్ స్క్వాడ్‌కు ఎంపికైన ఉత్సాహంలో చాహల్ మరో ఫీట్ సాధించాడు. చాహల్ ఈ ఫార్మాట్‌లో 350 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీ సారథి రిషభ్ పంత్ వికెట్ తీసి చాహల్ ఈ మైలురాయికి చేరుకున్నాడు. రాజస్తాన్ బౌలర్లలో అశ్విన్‌కు మూడు, చాహల్, సందీప్ శర్మ, బౌల్ట్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు%శొ

%ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: ఫ్రేజర్ (సి)ఫెర్రెరియా (బి)అశ్విన్ 50, అభిషేక్ పొరెల్ (సి)సందీప్ శర్మ (బి)అశ్విన్ 65, హొప్ (రనౌట్)సందీప్ శర్మ 1, అక్షర్ పటేల్ (సి)రియాన్ పరాగ్ (బి)అశ్విన్ 15, రిషబ్ పంత్ (సి)బౌల్ట్ (బి)చాహల్ 15, స్టబ్స్ (ఎల్‌బి)సందీప్ శర్మ 41, నబి (సి)అశ్విన్ (బి)బౌల్ట్ 19, సలామ్ (రనౌట్)దూబే/సంజు 9, కుల్దీప్ యాదవ్ (నాటౌట్) 5, అదనం 1. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 221పరుగులు. వికెట్ల పతనం: 1/60, 2/68, 3/110, 4/144, 5/150, 6/195, 7/215, 8/221 బౌలింగ్: బౌల్ట్ 4-0-48-1, సందీప్ శర్మ 4-0-42-1, ఆవేశ్ ఖాన్ 2-0-42-0, అశ్విన్ 4-0-24-3, పరాగ్ 2-0-17-0, చాహల్ 4-0-48-1.

# ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌ను ఓడించిన రాత్రి నిద్ర లేదు..

## అఫ్గాన్ క్రికెటర్ రషీద్ ఖాన్ కామెంట్స్!



గతేడాది అక్టోబర్‌లో జరిగిన ప్రపంచకప్‌లో పసికూన అఫ్గానిస్తాన్ సాధించిన సంచలన విజయాలు క్రికెట్ ప్రేమికులను నివ్వెరపరిచాయి.

ఆస్ట్రేలియా మీద గెలిచినంత పని చేసి ఓడిన అఫ్గానిస్తాన్.. పాకిస్తాన్ మీద సునాయాసంగా గెలిచేసింది. ఇంగ్లండ్‌పై కూడా విజయం సాధించింది. ఇక, శ్రీలంక్, నెదర్లాండ్స్‌పై కూడా విజయాలు సాధించింది. అయితే పాకిస్తాన్ మీద సాధించిన విజయం అఫ్గాన్ క్రికెటర్లకు గొప్ప కిక్ ఇచ్చిందట. ఆ దేశ స్పిన్నర్ రషీద్ ఖాన్ తాజాగా అప్పటి విజయం గురించి మాట్లాడాడు. %--%పాకిస్తాన్ మీద గెలిచిన తర్వాత మా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆ రాత్రంతా సంతోషంతో డ్యాన్స్‌లు వేస్తూనే ఉన్నా. విజయం సాధించిన తర్వాత గ్రౌండ్ నుంచి హొటల్ వరకు సెలబ్రేట్ చేసుకున్నాం. అర్ధరాత్రి దాటిన మా సంబరాలు ఆగలేదు. అప్పటికి వెన్ను నొప్పితో బాధపడుతున్న నేను కూడా విపరీతంగా డ్యాన్స్‌లు వేశా. జాగ్రత్తగా ఉండాలని మా ఫిజియో హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా నేను ఆగలేదు. నా డ్యాన్స్‌లు చూసి మా టీమ్ మొత్తం ఆశ్చర్యపోయింద%--%ని రషీద్ తెలిపాడు.

ఆ మ్యాచ్‌లో అఫ్గాన్ బ్యాటర్లు ఇబ్రహీం జద్రాన్ (87), గుర్బాజ్ (65), రెహమత్ షా (77) అద్భుతంగా బ్యాటింగ్ చేసి విజయంలో కీలక పాత్ర పోషించారు. అఫ్గాన్ బౌలర్ నూర్ అహ్మద్ చెలరేగి మూడు వికెట్లు పడగొట్టాడు. రషీద్ ఖాన్ వికెట్లేమీ తియకపోయినా పొదుపుగా బౌలింగ్ చేసి పరుగులను నియంత్రించాడు. ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన అఫ్గానిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి నేరుగా అర్హత సాధించింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com